# తానా పత్రిక


**Telugu Association of North America**

❖ Volume - 33 ❖ Issue - 5 ❖ August 2026




OWN AN

# AWARD-WINNING FRANCHISE




Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Volume-33 Issue-5**
**August 2026**


*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


***Associate Editor***
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.





***President***
**Naren Kodali**
703-371-5029; president@tana.org

***Executive Vice President***
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

***Immediate Past President***
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

***Secretary***
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

***Treasurer***
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

***Joint Secretary***
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

***Joint Treasurer***
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

***Community Services Coordinator***
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

***Cultural Services Coordinator***
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

***Women Services Coordinator***
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

***Special Projects Coordinator***
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

***International Coordinator***
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

***Sports Coordinator***
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

***Health Services Coordinator***
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

***Benefits Coordinator***
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

***Media Coordinator***
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

***NRI Students Coordinator***
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

***Social Welfare Coordinator***
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

***Youth Coordinator***
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

***Education Coordinator***
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

***Regional Coordinators***
**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




**ముఖచిత్రం:**
విశాకపట్నం (భోగాపురం) అంతర్జాతీయ విమానాశ్రయంలోకి అడుగు పెట్టగానే ఎదురయ్యే అల్లూరి సీతారామరాజు  విగ్రహం


ఇండియా డే పరేడ్
**న్యూయార్క్‌లో తానా వైభవం**
16





**బ్యాక్‌పాక్‌ల విరాళం**
18

**అట్లాంటాలో రక్తదాన శిబిరం**
22





**తానా ఆధ్వర్యంలో వాలీబాల్, త్రోబాల్ పోటీలు**
30

నివాళి
**షావుకారు జానకి**
34


## ఇంకా...


TANA Foundation Donation Form ... 06
సంపాదకీయం ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
తానా-పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ... 26
యువ సాంకేతిక ప్రతిభకు తానా తోడ్పాటు ... 28
మన మాతృభాష తెలుగు తరాల వారధి ... 32
వంశీ పొలమారిన జ్ఞాపకాలు
సైకో ... 38
కథ
ఖాళీలను పూరింపుము!
- పాణిని జన్నాభట్ల ... 46
జ్ఞాపకాలు
డు ది వర్క్
- ఎ. జగన్నాథ శర్మ ... 54
సినిమా -
కలయిక మరోసారి...
వ్యాపారం అదుర్స్ ఈసారి
- శ్రీ అట్లూరి & జలపతి ... 58


KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to foundation.chairman@tana.org***

# సంపాదకీయం

ఈ నెల ముఖచిత్రం ప్రముఖ విప్లవవీరుడు, స్వాతంత్ర్యయోధుడు అల్లూరి సీతారామరాజుది. విల్లు ఎక్కుపెట్టి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన శౌర్యం ఆయనది. ఆ వీరుడి విగ్రహాన్ని ఇప్పుడు ముఖచిత్రంగా వేయటం ఎందుకు, అని అనుమానం రావచ్చు. తెలుగువారు గర్వించేలా దాదాపు 2500 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతంగా రూపుదిద్దుకున్న విశాఖపట్నం (భోగాపురం) అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడమే అందుకు కారణం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏడు విమానాశ్రయాలున్నా ఏ ఒక్కదానికీ స్వాతంత్ర్య సమరయోధుడి పేరు లేదు. ఇప్పుడు ఆ లోటు తీరింది. విమానాశ్రయ ప్రాంగణంలోకి అడుగు పెట్టగానే దర్శనమిచ్చే స్ఫూర్తిదాయక విగ్రహం ఇది. ఈ విమానాశ్రయం రూపుదిద్దుకోవడంలోను, త్వరితగతిన పూర్తవడంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు ప్రముఖపాత్ర వహించినప్పటికీ చెప్పుకోదగిన ఔదార్యాన్ని కనబరచినవారు పూసపాటి అశోక గజపతిరాజు. వందల ఎకరాల తమ భూమిని విమానాశ్రయానికి విరాళంగా ఇచ్చారు ఆయన. వీలు వెంబడి విమానాశ్రయ విశేషాలను వచ్చే సంచికల్లో ప్రచురిస్తాం. ఈ విమానాశ్రయానికి రాకపోకలు ఆగస్ట్ 15న 80 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగిసిన వెంటనే ఆగస్ట్ 17వ తారీకు నుంచి ప్రారంభం కావడం యాదృచ్ఛికమే అయినా తెలుగువారికి మాత్రం గుర్తుండిపోయే సందర్భం.

అమెరికాలో పరిస్థితులు యధాతథంగానే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఇక్కడికొచ్చిన తెలుగు యువత భవిష్యత్తు ఇంకా గందరగోళంలో కొట్టుమిట్టాడుతూనే ఉంది. ఈ పరిస్థితి ఇంకా ఎన్నాళ్లు కొనసాగుతుందో వేచి చూడాల్సిందే!

వరుసగా సినిమాల అపజయాలతో కుదేలవుతున్న సినీ పరిశ్రమకు జులై, ఆగస్ట్ నెలలలో విడుదలయిన చిన్న సినిమాలు ఊపిరి పోశాయి. ఇప్పుడైనా మేల్కొని కథను నమ్ముకుని సినిమాలు తీస్తే సినిమారంగం కళకళలాడుతుంది.

అదేమిటో, గత రెండు సంవత్సరాలుగా గతకాలపు సినిమా వైభవం ఒక్కటొక్కటిగా కనుమరుగవుతోంది. ఈ నెల ప్రముఖ నటి జానకి వెళ్లిపోయింది. షావుకారు చిత్రంతో తన సినీజీవితాన్ని ప్రారంభించిన జానకి ఇంటి పేరు షావుకారుగా మారిపోయింది. తెలుగు, తమిళ, కన్నడ చిత్రరంగాలకు సుప్రసిద్ధ నటీమణిగా పేరు పొందిన షావుకారు జానకి అస్తమయంతో ఒక తరం నటీనటులు కనుమరుగయినట్లే. వారికి నివాళిగా ఈ సంచికలో ప్రత్యేక వ్యాసం ప్రచురిస్తున్నాం.

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Dr. Prasad Nalluri**
*Foundation Chairman*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS


**Sudheer Chand Narepalepu**
*New Jersey*


**Srinivas Bharthavarapu**
*New York*


**Phani Kantheti**
*Mid Atlantic*


**Sudheer Kommi**
*Capital*


**Ravi Chandra Vadlamudi**
*Appalachian*


**Ramprasad Chilukuri**
*North*


**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*


**Ravi Kumar Potla**
*South Central*


**Satish Kotapati**
*DFW*


**Hemakumar Gotti**
*Southern California*


**Mounika Manikonda**
*New England*


**Shekar Kollu**
*South East*


**Ramakrishna Vankina**
*North Central*


**Sudheer Unnam**
*North West*


**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*



**Dr. Prasad Nalluri**
*Chairman*
*Ex-Officio Member*



**Bhakta Balla**
*Secretary, Ex-Officio Member*



**Srinivasa Oruganti**
*Treasurer*
*Ex-Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Dr. Prasad Nalluri**
*Chairman*



**Bhakta Balla**
*Secretary*



**Srinivasa Oruganti**
*Treasurer*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...

చేనులో కలుపు పీకాలి...

పంటకు పట్టిన చీడను వదిలించాలి...

అకాల వర్షాలను తట్టుకోవాలి...

ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...

సమాజానికి ఆహారం పెట్టాలి...

తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ

కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న

రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.

రండి...

'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...

కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.



PER EACH
POWER SPRAYER WITH
PROTECTIVE KIT **$100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**





"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."

**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America

# పాఠశాల

మన తెలుగు.. మన పిల్లల కోసం...

## దేశ భాషలందు – తెలుగు లెస్స...

# మన తెలుగు మన పిల్లల కోసం

# 2026-27 సంవత్సరానికి

## అడ్మిషన్లు జరుగుచున్నవి.

- తెలుగు పలుకు Level 1
- తెలుగు అడుగు Level 2
- తెలుగు పరుగు Level 3
- తెలుగు వెలుగు Level 4

**paatasala@tana.org**

For Registrations please use the link below
https://paatasala.tana.org/registration

| | | |
|---|---|---|
| NAREN KODALI<br>President | SRINIVAS LAVU<br>EVP | BHANU MAGULURI<br>PAATASALA - CHAIR |
| PRASAD MANGINA<br>+1-408-499-6530 | RAO YALAMANCHILI<br>+1 (203) 815-7627 | RAJANI MARAM<br>+1 (301) 537-5001 |
| SRINIVASULU PANUGANTI<br>+1 (732) 925-9341 | SUNEEL DEVARAPALLI<br>+1 404-536-1183 | K. SEKHAR CHANDRA<br>+91 9030549211 |

ఇండియా డే పరేడ్

# న్యూయార్క్‌లో తానా వైభవం...




భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా న్యూయార్క్ నగర నడిబొడ్డున వేలాదిమంది గుమిగూడటంతోపాటు భారత స్ఫూర్తిని మరోసారి చాటారు. ఇటీవల జరిగిన ఈ వేడుకల్లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) కూడా పాల్గొని, తెలుగువారి గర్వాన్ని, భారతీయ వారసత్వాన్ని, భారతీయ–అమెరికన్ సమాజ ఐక్యతను ప్రదర్శించింది.




తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి దార్శనికత, మార్గదర్శకత్వంలో, తానా నాయకులు, ప్రతినిధులు మరియు వాలంటీర్లతో కూడిన ఒక బలమైన బృందం ఈ పరేడ్‌లో పాల్గొని, న్యూయార్క్ నగర వీధుల గుండా ఎంతో ఉత్సాహంతో కవాతు చేసింది. పరేడ్ మార్గం పొడవునా తెలుగు సమాజం నుండి తానా బృందానికి అద్భుతమైన స్పందన లభించింది. అనేక తెలుగు కుటుంబాలు మరియు సమాజ సభ్యులు ప్రతినిధి బృందాన్ని పలకరించడానికి, తానా భాగస్వామ్యాన్ని అభినందించడానికి, కార్యకలాపాలలో చేరడానికి ముందుకు వచ్చారు.

ఈ పరేడ్, సమాజ సభ్యులకు తానా కార్యక్రమాలు, సేవల గురించి మరింత తెలుసుకోవడానికి ఒక అవకాశాన్ని కూడా కల్పించింది. హాజరైన వారిలో చాలామంది తానా కార్యక్రమాలు, సేవల గురించి తానా ప్రతినిధులను సంప్రదించారు. తానా బృందం ప్రజలతో






ఉత్సాహంగా సంభాషించి, ఉత్తర అమెరికా అంతటా తెలుగు సమాజానికి సేవ చేయడానికి సంస్థ చేస్తున్న నిరంతర ప్రయత్నాల సమాచారాన్ని అందించింది.

ఈ పరేడ్‌కు గ్రాండ్ మార్షల్స్‌గా వ్యవహరించి ప్రముఖ సినీనటి పూజా హెగ్డే, నటుడు అడివి శేష్ ఈ ఘనమైన వేడుకకు మరింత ఉత్సాహాన్ని జోడించారు.

తానా ప్రతినిధి బృందంలో న్యూ ఇంగ్లాండ్ ప్రాంతీయ ప్రతినిధి మౌనిక మణికొండ, న్యూయార్క్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ భక్తవరపు, ట్రస్టీ శ్రీనివాస్ ఎండూరి, పాఠశాల సహ–అధ్యక్షుడు రావు యల మంచిలి, అంతర్జాతీయ కోఆర్డినేటర్ కృష్ణప్రసాద్ సోంపల్లితో పాటు, చందన, కృష్ణ, వాసు రెడ్డి, స్వాతి కూచిభొట్ల, మరియు గణేష్ మూర్తి మొదలైనవారు ఉన్నారు.



## న్యూజెర్సీలో తానా సహాయం...

# 100 బ్యాక్‌ప్యాక్‌లు, పాఠశాల సామాగ్రి విరాళం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సామాజిక సేవలో భాగంగా న్యూజెర్సీలోని పెర్త్ అంబాయ్‌లో ఉన్న రారిటన్ వైఎంసిఎ సెంటర్ ఫర్ సపోర్ట్, సక్సెస్, ప్రాస్పెరిటీలో 'బ్యాక్‌ప్యాక్ అండ్ స్కూల్ సప్లైస్ డొనేషన్ ప్రోగ్రామ'ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా అవసరమైన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు 100 బ్యాక్‌ప్యాక్‌లను తానా అందజేసింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించి వారిలో చదువుపై మరింత ఉత్సాహాన్ని కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ప్రతి బ్యాక్‌ప్యాక్‌తో పాటు నోట్‌బుక్స్, పెన్సిల్స్, పెన్స్, మార్కర్స్, క్రేయాన్స్, రూలర్స్, ఎరేజర్స్, ఫోల్డర్స్ తదితర సుమారు 20 రకాల పాఠశాల సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని అందిం



చడంతో పాటు, పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో అవసరమైన వస్తువుల కొనుగోలు విషయంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలపై భారాన్ని కొంతవరకు తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక, తానా న్యూజెర్సీ బృంద సభ్యులు, పలువురు తానా యువ వాలంటీర్లు పాల్గొని బ్యాక్‌ప్యాక్‌లు, పాఠశాల సామగ్రిని విద్యార్థులు మరియు వారి కుటుంబాలకు అందజేశారు.




ఈ సందర్భంగా తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, అమెరికాతోపాటు భారతదేశంలోనూ అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడంలో తానా ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అమెరికాలో అయినా, భారతదేశంలో అయినా అవసరంలో ఉన్న సమాజాలకు అండగా నిలవడం తానా ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. విద్యార్థులకు బ్యాక్‌ప్యాక్‌లు, అవసరమైన పాఠశాల సామాగ్రి అందించడం చిన్న సహాయంగా కనిపించినా, అది వారిలో కొత్త విద్యా సంవత్సరంపై ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంచుతుంది.




అదే సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలపై పాఠశాల సామగ్రి కొనుగోలు భారాన్ని కొంతవరకు తగ్గిస్తుంది. ఈ చిన్నారులు మరింత ఉత్సాహంతో చదువులో ముందుకు సాగేందుకు










ఈ కార్యక్రమం ప్రేరణ కలిగిస్తుందని ఆశిస్తున్నాం," అని తెలిపారు. స్థానికంగా అవసరమైన చిన్నారులు, కుటుంబాలను చేరుకునేందుకు తానాకు అవకాశం కల్పించిన రారిటన్ వైఎంసిఎ – సెంటర్ ఫర్ సపోర్ట్, సక్సెస్ అండ్ ప్రాస్పెరిటీ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన న్యూజెర్సీ బృందాన్ని, నిర్వాహకులను, యువ వాలంటీర్లను తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, న్యూజెర్సీ రీజినల్ రిప్రజెంటేటివ్ సుధీర్ చంద్ నరేపాలెపు, తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీనివాస్ ఒరుగంటి, తానా యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. విద్య, యువత అభివృద్ధి, సామాజిక సంక్షేమానికి తోడ్పడటంతోపాటు అమెరికాలోని స్థానిక సమాజాలతో తానా అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైనవని వారు పేర్కొన్నారు.






ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న తానా యువ వాలంటీర్లను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలనే ఆలోచన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.



# అట్లాంటాలో
# తామా, తానా రక్తదాన శిబిరం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), మెట్రో అట్లాంటా తెలుగు సంఘం (తామా) కలిసి అమెరికన్ రెడ్ క్రాస్ భాగస్వామ్యంతో, కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా (సిజిఐ), అట్లాంటా సహకారంతో కమ్యూనిటీ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించాయి. అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచి ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో కమ్యూనిటీని ఒక్కతాటిపైకి తీసుకొచ్చింది.

శ్రీనివాస్ లావు (తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), సోహిని అయినాల (ఉమెన్ సర్వీసెస్ కో ఆర్డినేటర్), శేఖర్ కొల్లు (ఆర్ ఆర్), మధుకర్ యార్లగడ్డ (ఫౌండేషన్ ట్రస్టీ, తామా చైర్మన్), భరత్ మద్దినేని (బోర్డ్ డైరెక్టర్), సునీల్ దేవరపల్లి (సోషియల్ వెల్ఫేర్ కో ఆర్డినేటర్), సునీత పొత్తూరు (తామా ప్రెసిడెంట్ ఎలక్ట్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ













కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, అట్లాంటా కాన్సుల్ జనరల్ శ్రీ రమేష్‌బాబు లక్ష్మణన్ హాజరయ్యారు. వారి హాజరు ఈ సేవా కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకు వచ్చింది.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అంకితభావంతో కృషి చేసిన చైతన్య కొర్రపాటి, దీప్తి తాళ్లూరి, మాలతి నాగభైరవ (తానా కళాశాల చైర్), ఆర్తిక (తానా మేట్రిమోనియల్ చైర్), మరియు తిరు చిల్లపల్లి తదితరులతోపాటు స్థానిక తానా, తామా బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలను నాయకులు తెలియజేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి దాతకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు.





ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

## TANA Mid Atlantic

# ADOPT A HIGHWAY

**Date : September 13, 2026 (Sunday)**

**Time : 9:00 AM**

**Location:** Woods Drive, Mechanicsburg, PA

**Meeting Point :** 6 Warm Sunday Way, Mechanicsburg, PA 17050

SCAN ME FOR REGISTER

Register Now : https://tinyurl.com/mz83trrb

**GRAND SPONSORS**

IRENTURENT
RENTING MADE SIMPLE
LIVING MADE BEAUTIFUL

Shineteck Inc

ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America
పాఠశాల
మన తెలుగు మన పిల్లల కోసం

| SATISH CHUNDRU | VEDSAI ABBURI | ASHITA CHOWDARY KOTA | JESSE GUNDALA | SANJANA CHOWDARY MUPPA |
|---|---|---|---|---|
| (717) 418-8324 | (614) 271-8486 | (847) 530-6785 | (717) 979-7143 | (571) 426-6742 |

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
(TANA EVP)

**RAVI POTLURI**
TANA Board of Director

**PHANI KANTHETI**
(Mid Atlantic Regional Representative) (610) 620-4135

**VENKAT SINGU**
TANA Benefits Coordinator

• SOHAN SINGU • SANJANA KOTA • AADYA PAIDI • LASYA BOMMINENI • SRIYA NIMMAGADDA • SUJAL RAMACHANDRUNI


Prasad Kunarapu
Licensed PA Realtor®
941 N Providence Rd
Media, PA 19063 (HQ)
Cell: 484.888.0741
Email: prasadkrealtor@gmail.com
Web: www.teslarealtygroup.com
TESLA REALTY GROUP

CHUGH FINANCIAL SERVICES
ENSURING HAPPIEST RETIREMENT LIFE
WWW.CHUGH-FIN.COM

ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA 203 297 3077

OAKSTON

# Brilliant Springs

## Skills today

## Confidence tomorrow

**Learning at Brilliant Springs is interactive, engaging, and practical.**




### Focus

- Coding
- Mental Math
- Maths (School)
- Science

Small class sizes

**Big results!**

**Contact us today**

info@brilliantsprings.com

www.brilliantsprings.com

# తానా- పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం

వర్జీనియా రాష్ట్రంలో ప్రవాస భారతీయులు, వారి తల్లిదండ్రుల సమక్షంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. కేక్ కట్ చేసి ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ మాగులూరి భానుప్రకాష్ సమన్వయ పరచారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు మాట్లాడుతూ, స్నేహబంధం అమూల్యం. పెద్దల స్నేహబంధం ఇలాగే కొనసాగాలి, 60 వసంతాల వయసులో నలుగురు ఆప్తులే మన కున్న నిజమైన ఆస్తి. ఈ తరానికి తెలుగుభాషను నేర్పించటంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తరాల అను సంధానం మాతృభాషతోనే సాధ్యం. తెలుగుబాష పరిరక్షణ మనందరి విధి. మన తెలుగు మన పిల్లల కోసం అని తెలిపారు.

తానా-పాఠశాల చైర్మన్ భాను మాగులూరి మాట్లాడుతూ మాతృభూమి, మాతృబాష మన రెండు కళ్లు. వృత్తి, ఉపాధి, వ్యాపారరీత్యా తెలుగువారు











ప్రపంచంలో ఏ దేశంలో నివసిస్తున్నా మనందరి ఉమ్మడి భావ ఐక్యవేదిక మాతృభాష తెలుగు. ఈ తరం చిన్నారులకు తెలుగుభాషను నేర్పించటం ఇంటింటి భాధ్యత. భాషే బంధాలకు మూలం. తరాల అంతరాన్ని భాషతో పూరిద్దాం, మన భాద్యతను సగర్వంగా నిర్వహిద్దాం అని అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పలువురు పెద్దలు మాట్లాడుతూ... పిల్లల కోసం జీవితకాలం కష్టించి, వారిని ఉన్నతస్థితిలో నిలిపిన నిజ జీవిత కథా నాయకులు ప్రవాస భారతీయుల తల్లిదండ్రులు. ఆరు నెలలు విడిది కోసం వచ్చినా, తెలుగువారు స్నేహ బంధాన్ని నెలకొల్పి, ఆ బంధాన్ని ఇండియాలో సైతం కొనసాగిస్తూ వినోదం, తీర్థయాత్రలు లాంటి కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

తమ తమ జీవితాలలో స్నేహితుల పాత్ర, కష్ట నష్టాలలో స్నేహం విలువ, ఒకరినొకరు గౌరవిస్తూ జీవిత కాలం అండగా నిలిచిన మిత్రులను, సందర్భాలనూ నెమరు వేసుకున్నారు. అందరూ తమ జీవిత స్నేహ అనుభవాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీతారామారావు ఎండూరు, శ్రావ్య చామర్తి, శ్రీకాకుల రామ సత్యనారాయణ, వల్లభనేని వీరభద్రరావు, చంద్రనాధ్ నంబూరు, కందుల అభిరామ్, శంకర్రావు పొన్నం, పూర్ణచంద్రరావు అన్నం, కరణం రాజా, అంకమ్మరావు కట్ల, రాధాకృష్ణ మైనేని, సుబ్బారెడ్డి జొన్నల, ఐతా భిక్షపతి, సూరేపల్లి బ్రహ్మం, వేకల రామిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సి.హెచ్ సత్యనారాయణ, ఆళ్ల హరిబాబు, చిట్టెల సుబ్బారావు, రామకృష్ణ రెడ్డి, గణపతిరెడ్డి గుడిపాటి, జంపాల కృష్ణ మోహన్, డాక్టర్ అల్లం లింగం, సురేష్ లగిశెట్టి, యోగానంద్ వంకిన, గంగారావు పొనగోటి , సుదర్శన్ అమరవాది, భాస్కరరావు చీటి, సత్తయ్య మారిశెట్టి, గుడిపాటి గణేష్ రెడ్డి, చెరుకూరి ఇందుశేఖర్, షేక్ నూరి, పులిపాటి రాజేంద్రప్రసాద్, చింతా రాంబాబు, ప్రభు, పి.నర్సింగరావు, శ్రీనివాస్ చేరుకుతోట, వెంకటేశ్వర రావు చెరుగుప్పం, యాదగిరి గుండా తదితరులు పాల్గొన్నారు.

# యువ సాంకేతిక ప్రతిభకు తానా తోడ్పాటు...

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో యువ సాంకేతిక ప్రతిభకు పట్టం కట్టేలా 'యూత్ కోడ్ ఎ థాన్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించింది. కోడింగ్ రాయడంలో ప్రతిభ ఉన్న యువతను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ పోటీల్లో పెద్ద ఎత్తువ యువతీ యువకులు పాల్గొని తమ కోడింగ్ ప్రతిభను చాటారు. తమ కోడింగ్‌ల ద్వారా కొత్త గేమ్‌లను ఆవిష్కరించారు. తమ సృజనాత్మకత, నూతన సాంకేతిక ప్రతిభను చాటుకుని పలువురిని ఆకట్టుకున్నారు. తానా పాఠశాల సహకారంతో ఈ పోటీలు జరిగాయి.

తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి, ఈవిపి శ్రీనివాస్ లావు, బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి, సెక్రటరీ సునీల్ పంత్ర, బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజంటేటివ్ ఫణి కంతేటి, సతీష్ తుమ్మల ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. పోటీలకు సహకరించిన తల్లి దండ్రులు, స్పాన్సర్లు, వాలంటర్లకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని ముందుండి సమర్థవంతంగా సమన్వయం చేసిన అపర్ణ వాగ్వాలకి, సాంకేతిక వేదికను అత్యుత్తమంగా నిర్వహించిన సుజిత్ వాగ్వాలకి తానా నాయకత్వం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. అలాగే ఈ ఈవెంట్ విజయవంతం కావడానికి సహకరించిన ధీరజ్ యలమంచి, కేతన్ మామిడి, క్రిషిత నందమూరి, సాత్విక దుడాలకు మరియు విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ మార్గదర్శకత్వం వహించిన మెంటర్ గోపి వాగ్వాలకు కూడా అభినందనలు తెలియజేసింది.

తానా బోర్డు డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ 'యువత తమ ఆలోచనలకు పదును పెడుతూ, కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఇటువంటి వేదికలు ఉప యోగపడుతాయన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కంటూ, సాంకేతికతను తెలుసుకోసవడంతోపాటు, దానిలో రాణించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకువెళ్లాలని కోరారు.




## విజేతల వివరాలు

మిడిల్ స్కూల్ విభాగంలో ప్రథమ బహుమతి: వృషిన్ వడకట్టు, ద్వితీయ బహుమతి: అబ్దుల్ రెహమాన్, తృతీయ బహుమతి: దివిజ్ కృష్ణ కోనేరుకు లభించింది.

హై స్కూల్ విభాగంలో ప్రథమ బహుమతి: రిషి నాగబండికి, ద్వితీయ బహుమతి: సర్వేష్ కొమర్రాజుకు దక్కింది.

ప్రత్యేక పురస్కారాలు: బెస్ట్ వీడియో: దివిజ్ కృష్ణ కోనేరు, బెస్ట్ గేమ్‌ప్లే: రిషి నాగబండి, బెస్ట్ ఆడియో: రిషి నాగబండి, బెస్ట్ థీమ్ ఇన్ కార్పొరేషన్: వృషిన్ వడకట్టు, కహూట్ విజేతగా వృషిన్ వడకట్టు నిలిచారు.


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
రామాయణం
నైతికవిలువల తరగతులు
(ఇతిహాసాలలోని కధామృతం)
Classes on Ethical Values from Ramayana
for all age groups
Batches starting
on Wed, Thu, Sat & Sun
Registration link : https://events.tana.org/event/viswa-gurukulam-2026
Dr. NAREN KODALI
President
SRINIVAS LAVU
EVP
More info:
RAJANI MARAM
viswagurukulam@tana.org

# తానా ఆధ్వర్యంలో ఉల్లాసంగా వాలీబాల్, త్రోబాల్ క్రీడా పోటీలు

అప్పలాచియాన్ విభాగం ఆధ్వర్యంలో ఛార్లెట్‌లో ఆగస్టు 22వ తేదీన పురుషుల వాలీబాల్ టోర్నమెంట్ మరియు మహిళల ఇంటర్నేషనల్ త్రోబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 325 మంది క్రీడాకారులు, 25 మంది రిఫరీలు పాల్గొన్నారు.

NAFT-TANA నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు కూడా మంచి స్పందన వచ్చింది. తానా,












ఎన్ఎఎఫ్‌టీ కలిసి టోర్నమెంట్ నిర్వహించడం ఇది 3వ సారి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న మహిళా టీమ్‌లు చూపిన ప్రతిభ, ఉత్సాహం, స్ఫూర్తి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ రెండు టోర్నమెంట్లకు వచ్చిన ఆదరణ, అభిమానుల ఉత్సాహంపై నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. 50 మంది వలంటీర్లు ఈ టోర్నమెంట్‌ల విజయానికి కృషి చేశారు. తానా జాతీయ నాయకులు ఈ టోర్నమెంట్‌కు హాజరుకావడంతోపాటు పోటీలను నిర్వహించిన తానా అప్పలాచియాన్ నాయకులను అభినందించారు.

ఈ కార్యక్రమం కోసం ఎన్నో గంటలు ప్లానింగ్, కోఆర్డినేషన్, కష్టపడి పనిచేసిన నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, కిరణ్ కొత్తపల్లి, మాధురి ఏలూరి, మరియు రవి (నాని) వడ్లమూడిని పలువురు అభినందించారు. తానా నేషనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ చావా కార్యక్రమానికి విచ్చేసి, ఈ వేడుకకు మరింత గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ క్రీడా వేడుక విజయవంతం కావడానికి విలువైన సహకారం అందించిన స్పాన్సర్లకు, వలంటీర్లకు తానా అప్పలాచియాన్ టీమ్ ధన్యవాదాలు తెలియజేసింది.

# మన మాతృభాష తెలుగు - తరతరాల వారధి

మన మాతృబాష తెలుగు. శిశువు పుట్టిన నాటి నుండి తల్లి, తండ్రి, గురువు ఇలా మొదలై ఈలోకం విడిచే వరకూ మనల్ని అంటిపెట్టుకొని నడిపించే ఏకైక శక్తి మాతృబాష. అమ్మా అన్న పిలుపు నుండి మొదలై మన వివేకం, విజ్ఞానంతో జీవితకాలం మన బంధాల, అనుబంధాల కలగలుపు తెలుగు. నేడు మన పిల్లలకు, మన తల్లిదండ్రులకు మధ్య అంతరానికి సమాధానం తెలుగు. ప్రాచీన భాషగా గుర్తింపబడి మన ఘన చరిత్ర, గొప్పదనం, సంస్కృతీ, కళా, సాహిత్య రంగాల పురోభి వృద్ధిని ప్రపంచానికి చాటి చెప్పిన మాతృబాష మన తెలుగు. దేశభాషలందు తెలుగు లెస్స అన్న రాయలు వారి వాక్కును అజరామరం చేస్తూ ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్‌గా పేరొందిన మన మృదు మధుర తెలుగు భాషను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ తరం చిన్నారులకు చేరువ చేసే సత్ప్రయత్నమే 'రీ కనెక్టింగ్ ది జనరేషన్స్'.

సాంకేతిక, కృత్రిమ మేధ రంగాలలో పట్టు సాధిస్తూ పురోగమిస్తున్న మనమంతా మన పిల్లలకు మాతృభాషను నేర్పి మన పెద్దలతో అనుసంధానం చేయటంలో మాత్రం వెనుకబడిపోతున్నాం. వారి మధ్య తరాల అంతరాన్ని పూరించే వారధి కేవలం తెలుగు భాష మాత్రమే. తమ మనవాళ్ళు, మన రాళ్లతో.. తాతయ్య నాయనమ్మ, అమ్మమ్మలు ప్రేమ, వాత్సల్యంతో మనసు విప్పి మాట్లాడినా, ఈ తరం చిన్నారులకు అత్యధిక భాగం పూర్తిగా అర్ధం కాని పరిస్థితి మనందరం సాక్షులమే. అందుకే మాతృభాషను కాపాడుకోవటం, రాబోయే తరాలకు అందించటం నందరి విధి, కర్తవ్యంగా భావిద్దాం.

తానా-పాఠశాల వేదికగా... 'రీ కనెక్టింగ్ ది జనరేషన్స్" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, భాష ప్రాముఖ్యత, పెద్దల అనుభవాన్ని ఈ తరానికి చేరువ



చేయటం, ఏ దేశమేగినా మనచరిత్రను కాపాడుకునే ప్రయత్నంలో భాగం. అమెరికా రాజధాని ప్రాంతం వేదికగా పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగింది. ప్రతి ఒక్కరికీ మాతృబాష ప్రాముఖ్యతను తెలియజేస్తూ తానా పాఠశాల వేదికగా ఈ తరం చిన్నారులకు తెలుగు భాషను పలుకు, అడుగు, పరుగు, వెలుగు అనే వార్షిక విభాగాల ద్వారా తెలుగును నేర్పిస్తున్నారు. సరళంగా తెలుగులో సంభాషించుకునే విధంగా, చదవటం, రాయటం, మాట్లాడటం ప్రాథమిక అంశాలుగా పాఠశాల వేదికను వేలాదిమంది తెలుగింటి చిన్నారులకు అందిస్తున్నారు. ❀




— COLLEGE ADMISSIONS COUNSELING

Insider Knowledge.
Exceptional Results.

An experienced educational consultant and former US diplomat and visa officer, Todd Pierce has a record of helping clients find and get into the schools where they belong. He has visited over 60 universities in North America, Asia, and Europe and worked with students applying for undergraduate study, graduate/professional school, and various fellowships.

Head to my website to schedule a complimentary 20-minute consultation.

Admissions Counseling | Financial Aid | Essay Coaching | Career Advice



Todd Pierce

• Former U.S. Visa Officer • Immigration Rules Expert • US · Canada · International • Stanford BA · Yale MA

PIERCE ADMISSIONS

pierceadmissions.com

❖ సాయివంశీ

# షావుకారు జానకమ్మా... మజాకా!



'మీరు ఆడవాళ్ల కన్నా మగవాళ్లతోనే ఎక్కువ మాట్లాడతారని అంటారు,' అని టీవీ ఇంటర్వ్యూలో అడిగారు షావుకారు జానకిని. 'ఆడవాళ్ల మాటలు చీరలు, నగలు, బంగారం గురించే ఉంటాయి. మగవాళ్ల మాటల్లో చూడండి. పాలిటిక్స్, కరెంట్ ఎఫైర్స్, ఫైనాన్స్... చాలా అంశాలు ఉంటాయి. అందుకే నాకు మగవాళ్లతో మాట్లాడటమే ఇష్టం,' అని సూటిగా చెప్పారామె. She was ahead of her times.

రాజమండ్రిలో జననం. శుద్ధ బ్రాహ్మణ కుటుంబం. సముద్రాన్ని దాటారన్న కారణంతో ఆనాటి ఛాందసులు ఆమె తండ్రిని వెలేశారు. దర్భపుల్లలో నాలుక మీద వాత పెట్టుకొని ప్రక్షాళన చేసుకుంటే మళ్లీ కులంలో కలుపుకుంటామన్నారు. ఆయన ఒప్పుకోలేదు. వాళ్లకు తలవొంచలేదు. ఏ కులంలో అయినా అందరూ ఒక్కలాగే ఉండరు. తిరగబడతారు. కొత్త దారులు కనిపెడతారు.

రేడియోలో నాటకాలు చదవాలంటే వాచకం చాలా ముఖ్యం. ఏకాగ్రత చాలా అవసరం. చిన్న వయసులోనే వాటిని అందిపుచ్చుకున్నవారు జానకి. ఆమె రేడియోలో సంభాషణలు చదువుతూ ఉంటే అప్పటి జనం చెవులు రిక్కించేవారని ప్రతీతి. అలా రిక్కించిన వారిలో బి.ఎన్.రెడ్డి కూడా ఉన్నారు. 'గుణసుందరి కథ సినిమా తీస్తున్నాం. వేషం వేస్తావా?' అని అడిగితే ఎగిరి గంతేసి ఒప్పుకున్నారు జానకి. అలా వదిలేస్తే ఇంకెన్ని గంతులేస్తుందోనని కూర్చోబెట్టి చిన్నవయసులోనే పెళ్లి చేశారు ఇంట్లోవాళ్లు.

పెళ్లయ్యాక విజయవాడకొచ్చారు. మధ్యతరగతి కష్టాలు. చేతిలో చంటిబిడ్డ. భర్తకు చాలీచాలని జీతం. స్థిరం లేని ప్రయాణం. ఏం చేసేది? ఎలా నెట్టుకొచ్చేది? కళామతల్లి ఉందిగా! మద్రాసు వెళ్లి వేషాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఏదైనా చిన్న వేషం దొరికితే చాలనుకున్నారు. బి.ఎన్.రెడ్డి ద్వారా విజయా నాగిరెడ్డిని కలిశారు. వాళ్ల తొలి సినిమా 'షావుకారు'లో హీరోయిన్ అయ్యారు. జానకి 'షావుకారు జానకి'గా మారారు.

'హీరోయిన్ పెళ్లి చేసుకుంటే మార్కెట్ పోతుంది,' అని మాట్లాడుకునే కాలం కాదది. పెళ్లి చేసుకున్న హీరోయిన్లు తెరను ఏలుతున్న కాలాలవి. కన్నాంబ, జి. వరలక్ష్మి, భానుమతి, అంజలీదేవి, శ్రీరంజని... ఒక్కొక్కరు ఆనాటి స్టార్స్. వాళ్ల మధ్య పూచికపుల్లలా ఉన్న జానకి ఏం అనుతుంది? ఇటువైపు ఎన్టీఆర్ స్టార్‌డమ్... అటు ఏఎన్నార్ క్రేజ్ కూడా మొదలైంది.

దక్షిణాది సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న సీనియర్ నటి షావుకారు జానకి (94) ఏడు దశాబ్దాలకు పైగా సాగిన సుదీర్ఘ సినీ ప్రయాణంలో కథానాయికగా, ఆర్టిస్టుగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలకు జీవం పోసారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్రసీమల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నారు. షావుకారుతో మొదలైన ఆమె నటప్రస్థానం.. వందలాది పాత్రలతో సాగి... దక్షిణాది సినిమాచరిత్రలో చెరగని అధ్యాయంగా మిగిలిపోయింది.

1931 డిసెంబరు 12న తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించిన జానకి అసలు పేరు శంకరమంచి జానకి. చిన్న వయసులోనే కళలపై ఆసక్తి పెంచుకున్న ఆమె రేడియో నాటికల ద్వారా తన కళా ప్రయాణాన్ని ప్రారంభించారు. అనంతరం సినిమాల్లోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా కథానాయికగా ఎదిగారు.

దర్శకుడు ఎల్.వి. ప్రసాద్ తెరకెక్కించిన షావుకారు (1950) చిత్రంతో జానకి వెండితెరకు పరిచయమయ్యారు. ఆ సినిమాలో ఆమె పోషించిన పాత్రతో 'షావుకారు జానకి'గా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. అనంతరం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వందలాది చిత్రాల్లో





నటించి దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

తెలుగులో ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి అగ్ర కథానాయకుల సరసన నటించిన జానకి... తమిళంలో ఎంజీఆర్, శివాజీ గణేశన్ తదితర ప్రముఖ నటులతో కలిసి పనిచేశారు. రోజులు మారాయి, కన్యాశుల్కం, జయం మనదే, పాండురంగ మహత్యం, డాక్టర్ చక్రవర్తి, అక్కాచెల్లెలు, బడిపంతులు, సంసారం ఒక చదరంగం తదితర చిత్రాలు ఆమెకు గుర్తింపును తీసుకొచ్చాయి. ఇలా ఏడు దశాబ్దాలకు పైగా సాగిన సినీ ప్రయాణంలో షావుకారు జానకి దాదాపు 400 పైగా చిత్రాల్లో నటించారు.

### ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

నటనకుగాను జానకి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం నుంచి కళైమామణి, ఆంధ్రప్రదేశ్ నుంచి నంది పురస్కారాలు, ఇతర జీవిత సాఫల్య పురస్కారాలు ఆమెను వరించాయి. 2022లో భారత ప్రభుత్వం ఆమెకు దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీని ప్రకటించింది.

తన 94వ ఏట ఆగస్ట్ 21వ తేదీన ఇక సెల వంటూ వెళ్లిపోయిన షావుకారు జానకికి తానాపత్రిక నివాళులర్పిస్తోంది.



వాళ్లకు జోడీ అంటే అందంలో రంభను తలపించాలి. నాట్యంలో ఊర్వశిని మరిపించాలి. ఆ విద్యలేవీ జానకికి తెలియదు. జానకికి అందం లేదని కాదు. ఆ అందం వేరు. అది ముగ్ధత నిండిన అందం. కెమెరా కొలమానంలో ఇమడలేని అందం. ఆమెకు వచ్చిందల్లా చక్కగా డైలాగ్ చెప్పడం, నటించడం.

గ్లామర్ అనేది ఇప్పుడే కాదు, అప్పుడు కూడా ఇండస్ట్రీని ఏలింది. అటువంటిచోట తనకంటూ భిన్నమైన పాత్రల్ని సెలెక్ట్ చేసుకునే సాహసం చేశారు జానకి. తన ప్లస్‌లేమిటో, మైనస్‌లేమిటో తెలిసి మసులుకున్నారు. ఇతరులతో కంపేర్ చేసుకుని బాధపడే బదులు, తన బలాన్ని తెలుసుకొని ముందుకు సాగిపోయే బుద్ధివంతురాలిలాగా ప్రవర్తించారు. అది ఆమె జీవితాన్ని మార్చింది. స్థిరత్వాన్ని ఏర్పరిచింది. అంతమంది దిగ్గజాల మధ్య ఏమాత్రం అటూ ఇటూ అయినా తేలిపోయే అవకాశం ఉంది. అందుకే తన వాచకం, నటన మీద చాలా దృష్టి పెట్టారు. తెలుగుతోపాటు కన్నడ, తమిళ భాషల్ని స్పష్టంగా మాట్లాడేలా సాధన చేశారు.

తెలుగులో జానకి హీరోయిన్‌గా చేసిన సినిమాలు తక్కువ. అవి కూడా చాలావరకు సీరియస్ లేదా హోమ్లీ రోల్స్. జమునలాగా గ్లామరస్ రోల్స్, తన చెల్లెలు కృష్ణకుమారిలాగా మాడ్రన్ రోల్స్ ఆమెకు దాదాపు రాలేదు. రాలేదని ఆమె కుంగిపోలేదు. వచ్చినవే చక్కగా చేసి పేరు తెచ్చుకున్నారు. పుల్లయ్య తీసిన కన్యాశుల్కంలో ఎంతతెంతటి మహానటులు నటించారు! అంతమందిలోనూ బుచ్చమ్మ పాత్ర చేసిన జానకి గొప్పగా మిగిలిపోయారు. డాక్టర్ చక్రవర్తి, మంచి మనసులు, అక్కాచెల్లెళ్లు, ఉండమ్మా బొట్టు పెడతా, భలే కోడళ్లు... ఒక్కో సినిమాలో ఒక్కో కొత్త పాత్ర. సంసారం ఓ చదరంగరంలో చిలకమ్మను మర్చిపోవడం సాధ్యమా? షావుకారు జానకా... మజాకా!

తెలుగు కంటే తమిళ, కన్నడ సినిమాలే జానకికి ఎక్కువ పేరు, గుర్తింపు తెచ్చాయి. ముఖ్యంగా బాల చందర్ దర్శకత్వంలో ఆమెకు అద్భుతమైన పాత్రలు దొరికాయి. నగేష్ హీరోగా నటించిన ఎదిర్ నీచల్ (తెలుగులో సంబరాల రాంబాబు) సినిమాలో ఆమె చేసిన పాత్రకు జోహార్. తనే నిర్మాతగా ఉంటూ ఆయన డైరెక్షన్‌లో సినిమాలు చేశారు. హీరోయిన్ పాత్రలు చేస్తున్న టైంలోనే తెలుగు, తమిళ, కన్నడ సినిమాల్లో క్యారెక్టర్ రోల్స్ చేయడానికి రెడీ అయిపోయారు. ఒకప్పుడు తను హీరోయిన్‌గా చేసిన హీరోలకే తల్లిగా కూడా నటించారు. 2000 నుంచి 2020 దాకా తెలుగు సినిమాల్లో రిచ్ అమ్మమ్మ లేదా నానమ్మ అంటే ముందు కనిపించే నటి 'షావుకారు జానకే'.

94 ఏళ్ల జీవితం. చాలా ఒడిదుడుకులు. సంసారంలో కలతలు. ఇంటాబయటా ఇబ్బందులు. అన్నీ తట్టుకొని నిలబడ్డారు. 'మీ మొదటి సినిమా రెమ్యునరేషన్ ఏం చేశారు?' అని ఓ ఇంటర్వ్యూలో అడిగితే, 'మా పాపకు పాలడబ్బా తీసుకెళ్లాను' అని ఆర్ద్రతతో చెప్పారు. 'సినిమా తప్ప నాకేం తెలియదు. నా పిల్లలకు పూటకింత తిండి పెట్టడానికి, వాళ్లను చదివించి ప్రయోజకులను చేయడానికే సినిమాల్లోకి వచ్చాను' అని నిజాయితీగా చెప్పారు.

ఒక తరం తరలిపోయింది. మరో తరం పుడుతుంది. కానీ జానకి లాంటి నటి మళ్లీ వస్తుందా? కష్టమే!

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**Presents...**

in association with **TEST PREP PUNDITS** — WE HELP YOU ACHIEVE THE BEST



# SAT TUTORING

**WEEKLY 2 HOURS**
Aug 24 to Sep 16th 2026
Every Monday & Wednesday

- 8 Virtual Sessions
- 16 Hours of Teaching
- 2 Full length Practice Tests

**REGISTRATION FEE $75 ONLY**
All the funds will go for TANA Rythu Kosam

## Tutors



### ANWAR
Founder & CEO of Test Prep Pundits
AP Calculus AB/BC
Teacher
HISD Houston
**MATH TEACHER**



### Ms. Rana Koran
National Board Certified English Educator
15+ years teaching experience in Las Vegas
Specialist in SAT/ACT Reading strategies
Expert in critical reading & comprehension
**ENGLISH TEACHER**



### Mr. Nabil
SAT/ACT English Instructor
6+ years standardized test preparation
Writing & grammar specialist
Focus on high-score DSAT strategies
**ENGLISH TEACHER WRITING**

| | | | |
|---|---|---|---|
| Monday | August 24 | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Wednesday | August 26 | English Reading 7:00 PM- 8.00 PM EST | Math 8:10 PM - 9:10 PM EST |
| Monday | August 31 | Math 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Wednesday | Sep 2 | Math 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Monday | Sep 7 | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Wednesday | Sep 9 | English Reading 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Monday | Sep 14 | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Wednesday | Sep 16 | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Saturday | Sep 19 | Full Length Test | Full Length Test |

**Full Length Practice Test**
**Aug 20, 2026 Thursday**

**Final full length Test on Sep 19, 2026 Saturday**

- 6 Hours of Math
- 5 Hours of English Writing
- 5 Hours of English Reading

www.testpreppundits.com
(844) 383 - 7844
(713) 714 - 7347

**Registration Link : https://events.tana.org/event/sat-summer-2026**

**NAREN KODALI**
President

**SRINIVAS LAVU**
EVP

**RAJA KASUKURTHI**
Treasurer

**SUDHEER CHAND NAREPALUPU**
RR New Jersey

**SRINIVASA RAO CHERUKURI**
Youth Coordinator

**VENKATA RAO ADUSUMILLI**
Education Coordinator

మరో

# హాలీవుడ్ జ్ఞాపకాలు

# సైకో



ఆయన ముందు కూర్చున్న ఆ కుర్ర డైరెక్టరు, "మిమ్మల్నొకటి అడగాలనుకుంటున్నానండి," అన్నాడు.

నవ్వు ముఖంతో వున్న ఆ హిచ్‌కాక్, "అడుగు," అన్నారు.

"నాలాంటి కొత్త ఫిల్మ్ మేకరు ఒక గ్రేటెస్ట్ ఫిల్మ్ తియ్యాలంటే అతని చేతిలో ఏమేం వుండాలీ... అసలతనికెలాంటి సౌకర్యాలు కావాలండీ?"



ఆ కుర్రోడేసిన ప్రశ్నకి కళ్లు మూసుకున్నా పెద్దాయన కాసేపయ్యేకా నెమ్మదిగా తెరిచి, "ఒక గొప్ప సినిమా తియ్యడానికే గదా నువ్వడిగిందీ?" అన్నారు.

"ఔనండీ?" అనేసి ఏం చెప్తారా అని ఆత్రంగా చూస్తున్నాడు.

''మూడంటే మూడు మట్టుకి తప్పకుండా కావాలమ్మా.''

"ఏంటి సార్ ఆ మూడూ?"

"ఒకటి స్క్రిప్ట్"

"మరి రెండు?"

"మూడో?

"స్క్రిప్ట్" అనేసి ప్రశాంతంగా నవ్వుతా లేచి కాస్త దూరంగా ఆగున్న తన క్రిజ్లర్ కారెక్కి వెళ్లిపోతుంటే వెర్టిగోలాంటి మహోన్నతమైన సినిమా తీసిన డైరెక్టర్ ఆ ఆల్ఫ్రైడ్ జోసెఫ్, హిచ్‌కాక్‌నే చూస్తా ఉండిపోయేడు.

*




గులాబీరంగు శరీరం మీద పాలరంగు బ్రా వేసుకున్న మేరియన్ అనే అందమైన ఆ అమ్మాయిని చూసిన ఏ మగాడైనా సరే మెలికలు తిరిగి పడిపోవాల్సిందే. ఆ మనిషి నాక్కావాలంటే నాక్కావాలని ప్రతివాడు కొట్టుకు చావాల్సిందే... అంతందంగా మేరియన్ క్రేన్.

అయితే, ఇంకెవ్వరికీ గాకుండా ఆల్రెడీ పెళ్లయిన శామ్యులనే మనిషి దక్కించుకున్నాడా అందాల ఆడ మనిషిని.

ఆవేళ ఆళ్లిద్దరూ ఆ హోటలు గదిలో అన్ని రకాలు గానూ కల్సుకోడం అయ్యేకా ఇలా దొంగతనంగా కల్సుకోడం చిరాగ్గా వుందంది.

"ఏం చేస్తాం నా మాజీ ఇల్లాలికివ్వాల్సిన భరణం నలభైవేల డాలర్లూ ఇచ్చేదాకా ఇంతేమరి. నా దగ్గర చూస్తేనేమో ఏగాణీ లేదు," అన్నాడు శామ్యూల్.

అదే టాపిక్ మీద కాసేపు మాటాడుకున్నాకా లేచి తను పనిచేసే ఆఫీసుకి బయల్దేరిపోయిందా మేరియన్. వాళ్ల ఆఫీస్ బాస్ అయిన జాన్ బేంక్‌లో డిపాజిట్ చెయ్యమంటా నలభై వేల డాలర్లిచ్చేడావేళ.

దాంతో జంపైపోదామని డిసైడై... ఆ డబ్బు పట్టుకుని ఆ డిసెంబర్ పదకుండో తేదీ మధ్యాహ్నం రెండూ నలభైమూడు నిమిషాల తర్వాత ఆరిజోనా రాష్ట్రంలో వున్న ఆ ఫీనిక్స్ సిటీలోంచి బయల్దేరిందా మేరియన్ క్రేన్.

వెళ్తున్న తన కారు ట్రబులివ్వడంతో దానినా షోరూమ్‌లో వదిలేసి ఇంకో కారు తీసుకుని బయల్దేరుతుంటే ఒక పోలీసు చూసేడు.

సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటా హైవే ఎక్కినామె నగరం దాటి చాలా మైళ్లొచ్చేసేటప్పటికి రాత్రయిపోయింది. ఆకాశంనిండా మబ్బులు, గాలి చల్లగా వీస్తుంది.

ఆ అందమైన వాతావరణాన్ననుభవిస్తా ఈ నైట్ స్టే ఎక్కడా అనుకుంటుండగా రోడ్డుకి కుడిపక్కనే వున్న ఒక మోటేల్ కనిపించింది. దాన్ని చూస్తా కారు లోపలికి పోనిచ్చింది.

సన్నగా పొడుగ్గా అమాయకంగా వున్నా మోటేల్ ఓనర్ పేరు నార్మన్ బేట్స్. మర్యాదస్తుడైన ఆ బేట్స్ చాలా ఆదరంగా ఎదురొచ్చేడు.

ఆ మోటేల్ ఎనకాలే ఎత్తైన గుట్ట మీదుంది చాలా పాతకాలంనాటి వాళ్లిల్లు. అందులో తనతోపాటు ఉంటున్న మతిస్థిమితం లేని ముసలి తల్లిని సాకుతా ఈ మోటేల్ నడుపుతున్న బేట్స్‌ని చూసి చాలా జాలిపడింది మేరియన్.

చనిపోయిన పక్షులూ, చిన్న చిన్న జంతువుల శరీరంలో గడ్డీ, దూదీ కూరి నిజంగా ప్రాణమున్న ప్రాణుల్లా తయారుచేసి ఆ మోటేల్ గదుల్లో అందంగా డెకరేట్ చేసిన అతని ప్రతిభకి చాలా ముచ్చటపడింది. చాలా రుచికరంగా ఆ రాత్రి భోజనం తయారుచేసిన అతన్లో వంటోడిని తెగ మెచ్చుకుంటా గుడ్‌నైట్ చెప్పి తన గదిలో కెళ్లిపోయిందా మేరియన్.

ఆలోచిస్తున్నామె తను తప్పు చేస్తున్నానని చాలా గట్టిగా ఫీలవడంతో లెదర్ సూట్ కేస్‌లో వున్న డబ్బుని తీసి ఒక పాత డైలీ పేపర్లో పొట్లం గట్టి డబ్బు తిరిగిచ్చేద్దామన్న విషయాన్ని తన లోపలి ఆ న్యూనతాభావాల్ని డైరీలో రాసుకున్నాకా ఒక రకమైన రిలీఫ్ ఏర్పడ్డంతో చల్లటి నీళ్లోస్తున్న ఆ షవర్ కింద తలపెట్టి కాసేపలా వుండిపోతా స్నానం చెయ్యాలనిపించింది.

బట్టలు మార్చేసుకుని బాత్‌రూమ్‌లో కెళ్లింది.

షవర్లోంచి ఫోర్స్‌గా పడ్తున్న ఆ చల్లటి నీళ్ల కింద తలపెట్టినామె మనసంతా అదోలాగయిపోతుంది. హాయితో నిండిపోతుంది. తన శామ్యూల్‌తో బోల్డన్ని కలలు... కలకలం రేపే కలలు... కరిగిపోతున్న కలలు.

ఈలోగా...

చాలా రౌద్రాకారంలో వున్న ఒక ముసలి మనిషి చాలా పదున్తో పొడుగ్గా వున్న కత్తి పట్టుకునొచ్చి స్నానం చేస్తున్న మేరియన్ని పొడిచిన చోట పొడవకుండా పొడుస్తా చాలా గందరగోళం చేసేస్తుంటే... పొలోపొలోమంటా అరుస్తా గిలగిలా కొట్టుకుంటా చాలా దారుణంగా ప్రాణాలు విడిచిందా అందాల మేరియన్ క్రేన్.

అరుపులు విని వాళ్లింట్లోంచి పరుగెట్టుకుంటా వచ్చిన బేట్స్ ప్రాణం లేని ఆ శరీరాన్ని భయం భయంగా చూస్తా చాలాసేపుండిపోయినతను వాళ్లమ్మ చేసినీ పనికి ఒకటే గజగజలాడిపోయేడు.



ఇప్పుడీ డెడ్‌బాడీని పోలీసులుగానీ చూస్తే గందరగోళమైపోద్ది. ఇంక తన మోటేలుకి కస్టమరన్నోడీ జన్మకి రాడు.

చాలా భయపడిపోతా చాలాసేపాలోచించిన బేట్స్ లోపలికెళ్లి తెచ్చినా దళసరి పోలేథిన్ కవర్లో ఆ మేరియన్ శరీరాన్ని చుట్టేసేకా దాన్ని బయటికి మోసుకొచ్చి కారు డిక్కీలోకి తోసేసి ఇంకా ఆ మేరియన్ సామాన్లు కాయితంలో చుట్టిన డబ్బూ ఇంకా అన్నీ కార్లో పారేసేకా నడుపుకుంటా ఆ కార్‌ని వాళ్లింటి వెనక దూరంగా వున్న ఆ ఊబిలోకి తోసేసేడు.

అది పూర్తిగా మునిగిపోయే దాకా అక్కడే వుండి ఆ తర్వాత వెనక్కొచ్చి ఆ మేరియన్ వున్న ఆ గదిని కొత్తోళ్లెవరొచ్చినా ఎలాంటి అనుమానం రాకుండా శుభ్రం చేసేసేకా వాళ్లింటివేపు బయల్దేరేడు.

లోపలున్నా పిచ్చితల్లితో అసలు నువ్వేం చేసేవో తెలిసే చేసేవా ఒంటి మీద తెలివుండే చేసేవా... అని ఆ పిచ్చితల్లిని తిడతా అరుపులే అరుపులు.

చాలా పెద్ద గొడవే పడ్డాడు.

❇

నాలుగు రోజులు గడిచాయి. ఉదయం పది గంటలు దాటిందోలేదో పేల్చేసే ఎండ.

గాలే మాత్రం ఆడ్డంలేదు. సరిగ్గా అదే టైములో దిగేడా బట్టతల ఆర్బిగస్ట్. కనిపించకుండా పోయిన మేరియన్ని వెతుక్కుంటూ వచ్చిన ప్రయివేటు డిటెక్టివ్ అతను. బేట్స్‌ని పరిచయం చేసుకున్న ఆర్బిగస్ట్, "జాన్ పంపిస్తే వచ్చేను," అన్నాడు.

"అతనెవరు?" అన్నాడా ఆ నార్మన్ బేట్స్.

అతనెవరో చెప్పిన ఆర్బిగస్ట్ చాలా మృదువుగా మాటాడ్తూ చాలా తెలివిగా విషయాన్ని రాబట్టే ప్రయత్నాలు చేస్తూ ఆ మోటెల్ రూమ్‌లో దిగేడు.

బాగా రాత్రయ్యింది.

గదిలోంచి బయటికొచ్చిన ఆర్బిగస్ట్ నిశ్శబ్దంగా వున్న ఆ వాతావరణాన్ని చూస్తూనే నెమ్మదిగా చీకట్లో కల్సిపోయి వెనకున్న బేట్స్ ఇంట్లోకి దూరేడు.

అడుగులో అడుగేసుకుంటూ ఫస్ట్ ఫ్లోర్‌లో కాసేపు కలతిరిగి చెక్కమెట్లు దిగుతున్నాడు.

అంతే...

నేల మీదొదిలిన పేలుడు జువ్వలాగ దూసుకుంటూ వచ్చేసినా ఆడమనిషి మెరుపులాగ ఆ ఆర్బిగస్ట్ మీదికి దూకేసి పొడిచినచోట పొడవకుండా పొడుస్తుంటే చాలా దారుణంగా చనిపోయేడా బట్టతల డిటెక్టివ్.



ఆవేశం తగ్గినా తల్లి తన గదిలోకెళ్లి తలుపేసుకున్న కాసేపటికొచ్చిన బేట్స్ జరిగింది చూసి మళ్లీ గొళ్లు మన్నాడు. నెత్తీనోరూ బాదుకుంటూ ఇంతకు ముందులాగే ఈ డిటెక్టివ్ శవాన్నీ, అతని వస్తువుల్నీ మూటగట్టి ఆ ఊబిలో పారేసొచ్చేడు.

దెయ్యాలు కల తిరిగే ఆ అర్ధరాత్రి పూట ఇంట్లో కొచ్చిన బేట్స్ సరాసరి ఆ తల్లి దగ్గర కొచ్చి ఈసారి కూడా చాలా పెద్ద ఎత్తులోనే ఆ తల్లితో గొడవపడి, "పోలీసుల గుంపు చాలా పెద్ద ఎత్తులోనే దిగొచ్చు. కాబట్టి కొన్నాళ్లపాటు ఈ ఇంటి బేస్‌మెంట్లో దాక్కో. అర్థమైందా?" అంటూ పెద్ద పెద్ద కేకలేస్తూ బయటి కొచ్చేడు.

*

రోజులు గడుస్తున్నాయి.

ఇంతా అంతా భయంతోగాదు, చాలా పెద్ద ఎత్తు భయంతోనే గడుస్తున్నాయి రోజులు.

ఈ మోటేల్లో దిగిన పాసింజర్లలో ఎప్పుడు ఎవరు ఎలా చస్తారా అన్న టెన్షన్తో గడుస్తున్నాయి రోజులు.

*

చనిపోయిన మేరియన్ క్రేన్ ప్రియుడైన శామ్యులూ, చెల్లెలు విలా కల్సి పోలీసుల దగ్గర కెళ్లి చర్చిస్తే ఆ మోటేల్ ఓనరైన నార్మన్ బేట్స్ తల్లి ఏడేళ్ల క్రితమే చనిపోయిందని తెల్సింది.

షాకయిపోయిన వాళ్లకి వెనకాలేదో మిస్టరీ వుందనీ అదేంటో తెల్సుకోవాలనీ అనుకుంటూ ఇక్కడికి ప్రయాణమై వచ్చి ఈ మోటేల్లో దిగేరు.

ఆ బేట్స్‌ని మాటల్లో పెట్టిన శామ్యుల్ డిస్కషన్ చాలా పెద్ద ఎత్తులోకి దింపేసే టప్పటికి అక్కడ్నించి బయల్దేరినా విలా ఆ చీకట్లో నడుచుకుంటూ వాళ్ల బంగ్లాలోకి దూరింది.

ఆలోపల ఒకనాటి ఉడెన్ రాకింగ్ ఛెయిరూ, గ్రామ ఫోన్ రికార్డ్ ప్లేయరూ, ఒక కాలు విరిగిపోయిన ఉడెన్ టేబులు, పెండ్యూలం తెగిపోయి మూలపడున్న గోడ గడియారంలాంటి వస్తువుల మధ్యలోంచి నెమ్మదిగా అడుగులో అడుగేసుకెళ్తూ వున్న ఆ విలాకి బేస్‌మెంట్లో ఆ పాత కాలంనాటి రివాల్వింగ్

ఛెయిర్‌లో కూర్చున్న ఒక ఆడ మనిషి వెనక భాగం కనిపించింది.

అది చూస్తూ మూసి వున్న ఆ పొడుగాటి ఉడెన్ డోర్ తెరిచేటప్పటికి చాలా ఫోర్స్‌గా వచ్చినా ఈదురు గాలికి రివాల్వింగ్ ఛెయిర్ గిరుక్కుమని ఈ పక్కకి తిరగడంతో బట్టలు తొడిగి ఛెయిర్లో కూర్చోబెట్టిన అస్తిపంజరం భయానకంగా దర్శనమివ్వడంతో చూసినా విలా మాట పడిపోయి, గెడ్డకట్టుకుపోయినట్టుండి పోయింది.




ఈలోగా మెరిసే కత్తి పట్టుకుని దూసుకుంటా వచ్చినా ఆడరూపాన్ని చూసి పెద్ద ఎత్తున అరిచింది. పదునైన ఆ కత్తి విలా గుండెల్లో దిగబడిపోవాల్సినా టైములో మెరుపులాగ వెనకనించొచ్చినా శామ్యూల్ ఆ మనిషి రెండు చేతులూ పట్టుకుని పెళపెళా చప్పుడొచ్చే లాగ వెనక్కి విరిచేసేడు. గింజుకులాటలో ఆ మనిషి పెట్టుకున్న విగ్గూ, మాస్కూ వూడి నేలమీద పడ్డాయి.

చూస్తే...

ఆ మనిషి...???

*

ఇంతవరకూ చెప్పుకొచ్చింది 'సైకో' సిన్మా కథ.

ఇంక చెప్పబోయేది ఆ సినిమా తయారవడానికి జరిగిన తెర వెనక కథ.

*

చీకట్లో మూవియోలా ముందు కూర్చున్న ఎడిటర్ టోమోసినీ తయారవుతున్న ఆ వార్త్ బై నార్త్ వెస్ట్ సిన్మాలో ఆడ్రమెటిక్ ఫైట్ ఛేజ్‌ని ఎడిట్ చేస్తుంటే వెనకే నిలబడి వాచ్ చేస్తుంది అసిస్టెంట్ డైరెక్టరైన పెగ్గీ రాబర్ట్‌సన్.

ఇంతలో ఆ అవతలి గదిలో నల్లటి ఫోను మిస్టీరియస్‌గా మోగడం మొదలెట్టింది.

ఎవరా! అనుకుంటా వెళ్లి లిఫ్ట్ చేస్తే ఈ సినిమా డైరెక్టరైన హిచ్‌కాక్.

“ఇదేంటి సార్ మీరు లండన్ వెళ్తున్నానంటా బయల్దేరేరు గదా?” అంది ఫోన్ లిఫ్ట్ చేసిన పెగ్గీ.

“ఎయిర్‌పోర్ట్ నించి మాటాడున్నాన్లేగానీ, మొన్న న్యూయార్క్ టైమ్స్‌లో రాబర్ట్ బ్లోచ్ కొత్త పుస్తకం మీద రాబర్ట్ బ్లోచ్ రాసిన రివ్యూ చాలా బాగుంది. దాని గురించి పారామౌంట్ వాళ్లేమన్నా ఫోన్ చేసేరా?” అన్నారు హిచ్‌కాక్.

“లేదు సర్,” అంది పెగ్గీ.

“ఎయిర్‌పోర్ట్ బుక్ స్టాల్లో ఆ పుస్తకం కొన్నానిప్పుడే,” అంటా ఫోన్ డిస్కనెక్ట్ చేసిన హిచ్‌కాక్ మర్నాడు ఫోన్ చేసి, “మన నెక్స్‌ట్ సిన్మా సబ్జెక్ట్ రెడీ... పేరేంటో తెల్సా?” అన్నారు.

“ఏంటి సార్?”

“సైకో.”

*

పుస్తకం చాలా బాగుందిగానీ చాలా చిన్న పాయింటు. చాలా కష్టపడి స్క్రిప్ట్ రాస్తే మంచి సినిమా అయ్యే ఛాన్సుంది, అనుకుంటా రకరకాల రైటర్స్‌ని కలుస్తున్న హిచ్‌కాక్, గతంలో తను డైరెక్ట్ చేసిన కొన్ని టీవీ సీరియల్స్‌కి స్క్రీన్ ప్లే రాసిన జేమ్స్ కవంగాకి స్క్రిప్ట్ అప్పగించేడుగానీ అతను రాసింది పెద్దగా నచ్చలేదు.

దాంతో ఏం చేద్దామా అని తెగ అపసోపాలు పడ్తున్న టైములో తగిలిన రైటర్ జోసఫ్ స్టెఫానోతో వారం నించి చర్చలు జరుపుతున్నాడు..

ఆవేళ మాంచి డిస్కషన్లో వుండగా ఫోన్ చేసిన హిచ్‌కాక్ భార్య అల్మా ఆవేళ సాయంత్రం యూరప్ ట్రిప్‌కి బయటేరుతున్న విషయం గుర్తు చేసేటప్పటికి కుర్చీలోంచి లేచిన హిచ్ కాక్, “మిస్టర్ స్టిఫానో!... మేం యూరప్ నించి తిరిగొచ్చేటప్పటికి ఈ సినిమాలో మొదట హోటలు రూమ్ సీన్ రాయండి,” అని చెప్పి బయల్దేరేడు.

*

తిరిగొచ్చేటప్పటికి ఆ స్టెఫానో రాసిన సీన్ చదివిన హిచ్‌కాక్ భార్య, "చాలా బాగుంది," అంటూ మెచ్చుకుంటుంటే, "ఔనా!" అంటూ ఆ సీన్ కాయితాలు తీసుకుని చదివిన హిచ్‌కాక్, "ఔను చాలా బాగుంది," అన్నాడు.

అదంతా చూస్తున్న స్టెఫానో, "మీరింత గొప్ప డైరెక్టరై వుండి మీ శ్రీమతి సలహా తీసుకోడం బాగుంది సార్," అన్నాడు.

నవ్వేసిన హిచ్‌కాక్, "మా పెళ్లికి ముందు నేనీవిడ గారి దగ్గర అసిస్టెంట్‌గా చేసేను తెల్సా?... ఆ రోజుల్లో స్క్రీన్ రైటరే గాకుండా ఎడిటర్ కూడా... అవతలి మనిషి చిన్నయినా పెద్దయినా వాళ్లలో వున్నది వినాలి ముందు అన్నది ఈవిడ దగ్గర నేర్చుకున్నదే తెల్సా?" అంటూ ఆయన చెప్పుకుంటూ పోతుంటే తలొంచుకు వింటున్నాడా యంగ్ రైటర్ స్టెఫానో.

తన విజయాల వెనకున్న ఆడదైన ఆ అల్మా, తన ఆరోప్రాణమైన ఆ అల్మాతో గతాన్నే తల్చుకుంటూ ఆ కొత్త స్టీఫానోతో స్క్రిప్ట్ వర్క్ మొదలెట్టాడు.

ఆ స్క్రిప్టింగ్ టైములో సస్పెన్స్ సినిమాకి సద్గంధమైన హిచ్‌కాక్ రకరకాల సందర్భాల్లో రకరకాలుగా



చెప్తుంటే అలా చెప్పే ప్రతీదీ ఒక చక్కని అధ్యాయమే అవుతుంది.

సినిమాలో సస్పెన్స్ అద్భుతంగా పండాలంటే మాటలు చాలా తక్కువుండేలా సన్నివేశాలు సృజించబడాలి. అసలు పాత్రలకి బదులుగా కెమెరా ఎక్కువగా మాటాడాలి. దీన్నే కెమెరాతో కథ చెప్పడం అంటారు.

వింటున్నాడా స్టెఫానో.

"ఈ స్క్రిప్ట్‌లో భయానకమైన, సన్నివేశాల్ని అసలు మనం కన్సివ్ చెయ్యొద్దు."

"ఇది ప్రేక్షకుడ్ని భయపెట్టే సినిమా కదా సర్?"

నవ్వేసిన హిచ్‌కాక్, "ప్రేక్షకుల మనసుల్లో భయం వుంటుంది. దాన్ని మనం తట్టిలేపితే చాలు," అంటూ, "సినిమా స్క్రిప్టు పూర్తిచేసి దీనికి గొప్ప హర్రర్ ఫీలింగ్ కలగాలంటే బ్లాక్ అండ్ వైట్‌లోనే తియ్యాలి," అంటే, "ఔనా?" అన్నారంతా.

"ఔను... ఈ సినిమాని మనం బ్లాక్ అండ్ వైట్‌లో ఒక మిలియన్ డాలర్లకంటే తక్కువ బడ్జెట్లో తీస్తున్నాం," అన్నారు.

అదిరిపోతా వింటూ, 'అయితే... హిచ్‌కాక్‌లాంటి గొప్ప డైరెక్టరు ఇంత లో బడ్జెట్‌లో తీస్తారా???' అనుకున్న లైన్ ప్రొడ్యూసర్లు, "మరి మెయిన్ లొకేషన్ ఎక్కడ వెతుకుదాం?" అన్నారు.

నవ్వేసిన హిచ్‌కాక్ యూనివర్సల్ స్టూడియో లోపల రోడ్లలో చాలా దూరంగా వున్న ఒక రోడ్డు పక్కన పరమ చవక బడ్జెట్లో ఒక సెట్ వేసేరు. (పందొమ్మిది వందల అరవైలో వేసినా సెట్ టూరిస్టుల కోసం ఇప్పటికీ వుంది.)

అన్నట్టే ఏ ఊరూ పేరూ లేని జనాల్ని పెట్టుకుని, చిన్న టీవీ యూనిట్‌తో మొదలెట్టేరా సైకో సినిమా.

*

రాసుకున్న కథ ప్రకారం బాత్‌రూమ్ సీన్లో చంపేసిన మేరియన్ క్రేన్ తల వేరు చెయ్యాలి.

కానీ, హింసని చాలా తక్కువ శాతంలో చూపించడం కోసం టేకింగ్‌లో చేసిన మేజిక్కులతో ఆ తలను వేరు చెయ్యడం కాదుకదా కనీసం కత్తితో శరీరం మీద పోటు కూడా చూపించలేదు.

అలా ఆ మాయల్తో ఆ బాత్‌రూమ్ సీన్ తియ్యడానికి ఏడు రోజులు పడితే మొత్తం సినిమా షూటింగ్ చేసింది ఇరవై ఒక్క రోజులు మాత్రమే.

రక్తంతో కలిసిన నీళ్లు ఆ బాత్‌రూమ్ డ్రైనేజ్ జాలీలోంచెళ్లిపోతుంటే డిజాల్వ్‌లో కనిపించే మేరియన్ కన్ను షాట్ ఈ సినిమా హైలైట్ షాట్స్‌లో ఒకటి. దానికోసం ఒక కాంటాక్ట్ లెన్స్ వాడేరు.

కారు ఊబిలో కూరుకుపోయే షాట్‌కి నెంబరాఫ్ టేక్స్ కుదరవుగాబట్టి హైడ్రాలిక్ జాకీలూ తాళ్లతో చాలా కట్టుదిట్టం చేసుకుని చాలా సక్సెస్‌ఫుల్‌గా సింగిల్ షాట్‌లోనే తీసేసేరు. (ఇలా ఇప్పుడు చాలామంది తీసేస్తున్నారు గదా అని ఎవరన్నా అనొచ్చు, అది ఇప్పుడు. ఇది ఎప్పుడో.)

హాలీవుడ్ సినిమాల్లో ఒక కాయితం మీద రాసేకా దాన్ని ముక్కలుగా చింపి ఫ్లష్‌లో పడేసి టాయిలెట్ ఫ్లెష్ చెయ్యడం సైకో సినిమాతోనే మొదలైంది.

ఆల్ఫ్రెడ్ హిచ్ కాక్, జోసెఫ్ స్టెఫానో రాసిన సస్పెన్స్ కథనాన్ని స్క్రీన్ మీద కెక్కించినా, తన సంగీతంతో మహాద్భుతమైన గగుర్పాటు కలిగించాడు సంగీత దర్శకుడైన బెర్నార్డ్ హెర్మన్.

ముఖ్యంగా బాత్‌రూమ్‌లో హత్య జరిగేటప్పుడు సృష్టించిన అద్భుతమైన థీమ్ మ్యూజిక్ ప్రపంచమంతా పేరెల్లింది. హిచ్‌కాక్ పరిచయం కాకముందు చిన్ని చిన్ని టీవీ, స్టేజ్ షోలకి మ్యూజిక్ కంపోజ్ చేసిన బెర్నార్డ్ ఈ సైకో సినిమాతో చరిత్రలో నిల్చిపోయేడు.

అమెరికన్ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ఎన్నిక చేసిన దాని ప్రకారం... వంద అత్యుత్తమ చిత్రాల్లో సైకోది పద్దెనిమిదో స్థానం. ఇంక హారర్ చిత్రాల్లో అయితే సైకోదే ప్రథమ స్థానం. ఇలా ఇన్ని గగుర్పాటుల్ని కలగజేసిన సైకో సినిమా రిలీజై ఇప్పటికి అరవయ్యేళ్లు దాటింది.

*

సస్పెన్స్ చిత్రరాజాలకి రారాజైన ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 29 ఏప్రిల్ 1980లో (తండ్రిలాగే) కిడ్నీ ఫెయిల్యూర్‌తో చనిపోయేడు.

సముద్రమంత ఖ్యాతిని సంపాదించుకున్న ఆ సస్పెన్స్‌బ్రహ్మ దేహాన్ని దహనం చేసి అస్తికల్ని (పసిఫిక్ మహా) సముద్రంలో కలిపేసేరు.

అలా ఆయన కాలం చేసిన రెండేళ్లకి ఆయన ప్రాణంలో ప్రాణమైన భార్య అల్మా, ఆయన సక్సెస్ వెనక ఆడమనిషైన ఆ అల్మా కూడా దేహం చాలించి భర్తలాగే బూడిదై ఆ సముద్రంలో కల్సిపోయింది.



Shanta Aitha
REALTOR®
SRES MLS
United Real Estate
908-727-0902
484-367-7727
ShantaRealtor@gmail.com
www.Serenity-Realty.com
150 Allendale Rd.
King of Prussia, PA 19406
Each Office Independently Owned and Operated

కథ



* పాణిని జన్నాభట్ల

# ఖాళీలను పూరింపుము!



భూమిని చీల్చుకుంటూ పైకొస్తోంది ఎండ. దిక్కుల్ని కప్పేస్తూ, దారుల్ని మండిస్తూ, రక్తాల్ని కూడా ఆవిరి చేస్తూ... దరిద్రపు ఎండ! గట్టిగా గేటు తోసుకుంటూ ఇంట్లోకొచ్చాను. కీచుమని శబ్దం చేసిందది. ముసలి గేటు. ఇంట్లో అన్నీ ముసలివే. బీటలొచ్చిన ప్రహరీ గోడ, దుమ్ము పట్టిన స్కూటరు, లోపల అయోమయంగా తిరిగే రెండు ప్రాణాలు. టోకుగా ముసలి ఇల్లు. ముందువైపు పూలమొక్క లేసున్న ప్యాచ్ తప్ప. హెడ్మాస్టర్‌గా రిటైరైన తర్వాత ఆ పదిహేనడుగులు భూమే నా ప్రపంచంగా మారుతుందని ఇంతకు ముందెవరైనా అనుంటే పెద్దగా నవ్వేవాడినేమో. గుత్తులు గుత్తులుగా వస్తున్న గులాబీల్ని చూస్తూ లోపలికెళ్లకుండా అలా నిలబడిపోయాను.

“ఏంటి ఒక్కళ్లే వచ్చారు?! శ్రీకర్ గాడేడి?” అంది శ్రీవిద్య హడావిడిగా బైటికొస్తూ. పాత చీరా, నెరిసిన కొప్పు, చిన్న చిన్న ముడతలు పడున్న మొహం. “పకోడీ లేస్తున్నా వాడి కోసం. ఆ చివర ఫ్యాన్సీ కొట్టు దగ్గరా గాడా?”

తల అడ్డంగా ఊపాన్నేను. ఏం చెప్పను? ఈమె ప్రపంచానికీ, అసలు ప్రపంచానికి చాలా ఎడం... నేనెప్పటికీ కలపలేనంత. “రాలేదే వాడు. రాడట, వదిలెయ్!”

“ఏమైంది, ఏమందావిడ?” కోపంగా మారింది స్వరం.

“వాడికేవో ఎగ్జామ్స్ అట, డిస్టర్బ్ అవుతాట్ట ఇటు పంపితే.”

“ఆయనేం అనలేదా మరి?”

“ఏమంటాడు. అసలేమైనా అననిస్తుందా!”

“మహాతల్లి, కావాలనే చేస్తోంది. ఏదో ఉంది.” అవును, జగదాంబ మహాతల్లే.

“ఇప్పటికి తెలిసిందా నీకు? రెండు నెలల నుంచీ తిప్పుకుంటుంటే!” విసుక్కున్నాను. “మన మనవడిని మన దగ్గరికి పంపడానికి ఆవిడ పెత్తనమేంటండీ!”

పోయిన కొడుకుతోపాటు మనవడిమీద అధికారం కూడా పోయింది. ఆమెకది చెప్పలేను. కాకపోతే, ఎంత లేట్‌గా అర్థమైతే అంత మంచిది.

“ఏం చేద్దాం, లలితకి ఇంకోసారి ఫోన్ చేద్దామా? తను గట్టిగా చెప్తుందేమో వాళ్లమ్మకి?” అన్నాను, అది పనిచెయ్యదని తెలిసినా.

ఆన్సర్లు దొరకని డెడ్ ఎండ్స్‌ని వెతకడం అలవాటైపోయింది నాకు. ఎటోకటు నడుస్తున్నాంలే అనే శాటిస్‌ఫాక్షనే ముఖ్యం! లోపలికెళ్లి ఫోన్ చేసింది. గట్టిగా తిడుతోంది. ఎక్కడో హైదరాబాద్‌లో వర్క్ చేసుకుంటున్న కోడలు ఇక్కడ గుంటూరులో ఉన్న అమ్మని ఎలా కంట్రోల్ చెయ్యగలదు? కొంతమందిని చెయ్యగలరేమో కానీ జగదాంబ చేయనిచ్చే రకం కాదు.

పావుగంట తర్వాత ముందుగదిలోకొచ్చి మంచం మీద కూలబడింది శ్రీవిద్య కన్నీళ్లూ, పిండి మరకలతో నిండిన మొహం పెట్టుకోని.

“‘వాణ్ణి చూసి రెణ్ణెల్లు దాటుతోందండి... ఒకే ఊర్లో ఉండి... ఇంకా ఎందుకు బతికున్నానో నేను...”

సూటిగా ‘ఇది చెయ్యి’ అని చెప్పదామె. ఓ ఎమోషనల్ ఈక్వేషన్‌ని గాల్లోకి విసురుతుంది. దాన్లో తేలే బాధల్నీ, మారే భావాల్నీ పట్టుకుని, ఒకదానికిందొక స్టెప్స్ రాసుకుని, నేనే సాల్వ్ చేసుకుంటూ పోవాలి!

శ్రీకర్ స్కూలు గేటు ముందున్నాను. నాలుగవుతోంది. బస్సులన్నీ వరసల్లో రెడీగా పెట్టున్నాయి. సందేహించాను లోపలికెళ్లడానికి. ‘తప్పేముంది. నా మనవడిని నేను తీసికెళ్లడంలో?’ అనుకుంటూ ముందు



**పాణిని జన్నాభట్ల మొదటి కథ విద్యాదానం 2011లో కౌముది అంతర్జాల పత్రికలో ప్రచురించబడింది. దాదాపు 35 కథలు రాసారు. తనలో నన్ను కథా సంపుటి, ఒక నవల ప్రచురించారు. ఐటి మేనేజరుగా అమెరికాలోని బోస్టన్‌లో నివాసం.**

***panini@gmail.com***

కడుగేశాను, 'జగదాంబకి చెప్పకుండా' అనే తోకని కన్వీనియెంట్‌గా కట్ చేస్తూ. దూరం నుండే గమనించాడు దాస్ నన్ను, వాడి ముందు సైన్ చేస్తే కానీ పిల్లాడిని వదలడు బైటికి. చెయ్యాపాడు. ఇరుక్కుపోయాను. టేబుల్ దగ్గరికెళ్లాక షేక్‌హాండిస్తూ...

"ఎలా ఉన్నార్సార్, చానా రోజులైంది. మేడం రికవరయ్యారా?" అన్నాడు.

"బానే ఉన్నాం దాసూ, నడుస్తోంది," అన్నా అటూ ఇటూ చూస్తూ.

నా చూపుల్ని అర్థం చేసుకుని, వెనక్కి తిరిగి ఎవర్నో పిలిచాడు.

"రేయ్, ఫోర్ బీలో శ్రీకర్‌ని పిల్చకరా, బాబుకి బస్సు క్యాన్సిల్ చేపిచ్చు, డ్రైవర్‌కి గూడ జెప్పిరా" అన్నాడు.

'ఎందుకవన్నీ?' అన్నట్టు పెట్టా మొహం. "ఏయో ఫార్మాలిటీస్, మా మేడమ్ మళ్లా తిట్టిద్ది లేకపోతే," అన్నాడు నవ్వుతూ.

ఓ నిమిషం మౌనం.

'మీకు జరగ్గూడదు సార్ ఇలా. మీ బాబు నాకు బాగా తెలుస్సార్, హిందూ హైస్కూలేగా చిన్నప్పుడు. ఎప్పుడేవైతదో ఎవ్వరం జెప్పలేకబోతున్నాం," అన్నాడు జాలిపడుతూ.

దాసుతో ఇదే ఇబ్బంది. ఆరుతున్న గాయాన్ని కెలుకుతూ, అసలెలా మర్చిపోతారనే గిల్టీ ఫీలింగ్‌లోకి నెట్టేస్తూ...

"పోన్లే సార్, చాన్నాళ్లకి ఓ గుడ్ న్యూస్ ఇన్నా మొన్నే లలితా మేడమ్ గురించి. మంచిదే గద సార్..."

'దేని గురించీ?' అని నోటిదాకా వచ్చింది. కానీ దాటలేదు. నాకు తెలిసిన విషయమే అయ్యుంటుంది. జస్ట్ గుర్తుకు రావట్లేదంతే!

"తాతా!" శ్రీకర్ పరిగెత్తుకుంటూ వస్తున్నాడు. బ్యాగ్ సర్దుకుంటూ.

పుట్టినప్పుడు వీడిని చూసి అచ్చు మావాడి కార్బన్ కాపీ అని మురిసిపోయేవాళ్లం. ఇప్పుడు మిగిలున్నది ఈ ఒక్క కాపీనే అని తలుచుకుంటే భయమేస్తోంది.

తర్వాతి రెండు గంటలూ శ్రీవిద్య అన్నీ మరిచిపోయి వాడి దగ్గరే కూర్చుంది. వండినవన్నీ నా కొడుక్కి చిన్నప్పుడు తినిపించినట్టే మొహంలో మెరుపు పెట్టుకుని తినిపించింది. మనుషులెప్పుడూ ఇలాగే సంతోషంగా ఉండాలి, పక్కవాళ్ల ప్రశాంతత కోసం.

అంతలో హఠాత్తుగా, "అన్నయ్య గారూ, అన్నయ్య గారూ!" కేక బైట నుండి. నాలోని భయాన్ని అమాంతం తవ్వితీసిన కేక అది.

శ్రీవిద్య హడావిడిగా బైటికెళ్లి తలుపు తెరిచింది "రా వదినా, లోపలికి రా." విసురుగా లోపలికొచ్చింది జగదాంబ, నా ఒళ్లో కూర్చున్న శ్రీకర్ని చూసి మొహం ఎర్రగా మారుస్తూ...

"ఏంటండీ, ఏంటిది! చెప్పాపెట్టకుండా స్కూల్ నుంచి వీణ్ణి తీస్కెళ్లిపోవడం ఏంటి?"

శ్రీకర్ అయోమయంగా చూస్తున్నాడు. వాడిని అడుకోమని బైటికి పంపేసి, ప్రశాంతంగా అన్నాను, "మేమేం కిడ్నాప్ చెయ్యలేదమ్మా వాణ్ణి. చూడాలనిపించి ఓ పూట ఇంటికి తెచ్చుకున్నాం."

నా ప్రశాంతత ఇంకా ఉడికించిందామెని. "చూడండి. వాడిని తీస్కెళ్లడం కుదరదని మీకు నిన్న స్పష్టంగా చెప్పాను. నిన్న కుదరకపోతే, ఇవాళా కుదరదనే అర్థం."

"కాదొదినా, కొంతసేపే కదా? ఈయనా లెక్కల మాస్టార్ చేశారు. ఆ మాత్రం చదువు వాడికి ఇక్కడే చెప్పగలరు."

"అన్నయ్యగారూ, నేను ఇద్దరితో మాట్లాడలేను. మీ ఇద్దర్లో నాతో ఎవరు మాట్లాడతారో తేల్చుకోండి. అంతే!"

శ్రీవిద్యకి మండింది. "మా కొడుకున్నంతకాలం ఎన్ని నాటకాలాడేదానివో! మా అదృష్టం ఇలా ఏడ్చింది. వాడెళ్లిపోయాడు. ఇప్పుడు మమ్మల్ని వదిలించుకోవాలని చూస్తున్నావ్!"

"నువ్వేదైనా అనుకో. శ్రీకర్ మాత్రం ఇక్కడికి రాడు. రాకూడదు!"

"అదే ఎందుకో చెప్పట్లేదమ్మా నువ్వు... ఇదంతా వాడి చదువు గురించేనా?" అడిగాను.

" కాదు!" అంది జగదాంబ అటూ ఇటూ చూస్తూ. "లలితకో సంబంధం వచ్చింది."

శ్రీవిద్య, నేను ఒకరిమొఖాలొకరు చూసుకున్నాం.

"లలిత మాతో ఏం అనలేదే?!"

"నేనే చెప్పద్దన్నాను."

"మా కోడలు సంతోషంగా ఉంటే మాకేం ఇబ్బందమ్మా!" నాకీ ఆడ రాజకీయాలు అర్థంకావు.

"అది సంతోషంగా ఉండాలి అని మీరు ఏ కోశానైనా అనుకుంటే, అది మీ కోడలని మర్చిపోండి!"

శూన్యంలోకి తోసేసింది నన్నామాట. సన్నటి ఏడుపు నా పక్కన.

"నా కొడుకుని మనవడిలో చూసుకుంటున్నాం వదినా! అలా అనకు. మేమెవరికీ అడ్డం రాము."

"ఇదిగో చివరిసారి చెప్తున్నా. ఇంకోసారి వాడినలా తేస్తే, ఇక్కడికి రాను. డైరెక్ట్ పోలీస్ స్టేషన్ కెళ్తాను."

"నోటికొచ్చినట్లు వాగకు, మా కొడుకు సంపాదించిన ఆస్తంతా నీ కూతురికి ఊరికే రాసిచ్చాం గదూ, అందుకే నీకంత అలుసు, మాదే తప్పులే." శ్రీవిద్య ఆక్రోశం.

అనకూడదది. అవసరం లేదా టైంలో. నాలుక చివర్లో ఉంది ఎప్పుడు బైటికి తీయాలో తెలుసుకోవడమే జీవితం. మన ఆయుధం అనుకునే మాట అటెళ్లాక ఎదుటివాడితో చేతులు కలిపేయచ్చు.

"నీ బుద్ధులు ఇంకా బైటపెట్టలేదేంటా అనుకున్నా. ఓ నిమిషంలో మాట తిప్పేశావ్. డబ్బు పడేసి అందర్నీ కొనేద్దామనే. రేపీపాటికి నీ మొహాన కొట్టిస్తా దాంతోనే అన్నీ!" అని విసురుగా గేటు వైపు నడుస్తోంది జగదాంబ.

"అమ్మా! దాని మాటలేం పట్టించుకోకు, ఏదో బాధలో... మాకిప్పుడు ఆస్తులక్కర్లేదు. వీణీ, కోడల్నీ



అప్పుడప్పుడూ చూడగలిగితే చాలు!" అని నేను వెనకాలే అంటున్నా పట్టించుకోకుండా శ్రీకర్‌ని పట్టుకోని ఆటో ఎక్కేసింది జగదాంబ.

లోపలికొచ్చాక నన్ను అసహ్యంగా చూసింది శ్రీవిద్య. ఆమెనీ నేనలాగే చూస్తున్నానని చెబుతున్నాయి నా ముఖంలో కండరాలు.

ఆ తర్వాత రెండు రోజులూ మౌనంగా గడిచాయి. నేను చేసిన తప్పుకే అలా జరిగిందని తనూ, తన ఏడుపు వల్లే అలా జరిగిందని నేనూ, ఒకరినొకరం మౌనంగా తిట్టుకున్నాం. 'అన్నం పెట్టాను', 'అలారం కట్టండి', 'మంచినీళ్ల మోటరెయ్', 'మొక్కలకి నీళ్లు పొయ్యండి' లాంటి మెకానికల్ వాక్యాలు తప్ప పెద్దగా వేరే ఏమీ మాట్లాడుకోలేదు. నేనే ఓరోజు తేరుకుని లలితకి కాల్ చేశాను.

"చెప్పలేదే తల్లీ మాకు?" అనే మొదలుపెట్టాను.

కాసేపు ఏడ్చింది ఫోన్లోనే, పాపం, ఎంత క్షోభో!

"అమ్మే అంతా చేస్తుంది మావయ్యా!"

"మేమేం అడ్డు తల్లీ మీ అమ్మకి?"

"పాత జ్ఞాపకాలు మంచివి కాదంది. ఆ అబ్బాయి మంచోడు. మూవ్ ఆన్ అవ్వమంటోంది."

"మంచిదేరా. కానీ శ్రీకరూ, నువ్వూ ఇక్కడికి వచ్చి పోతూండచ్చు కదా? ఆ అబ్బాయిని కూడా తీసుకురా, మా కొడుకులాంటి వాడేగా!"

"అదే, మన విషయాలు ఆయనకీ వాళ్ల అమ్మా నాన్నలకీ ఇబ్బందిగా ఉండచ్చునీ.."

'ఆయనకి' అందా? ఛ అనుండదు.

"అందరం చదువుకున్న వాళ్లమే కదమ్మా, లోకం చూడందెవరిక్కడ?"

"అవును కానీ ఎవరికి జరిగినప్పుడే కద మామయ్యా వాళ్లకి తెలిసేది."

కరెక్టే. థియరీ వేరు, ప్రాక్టికల్స్ వేరు. "పిల్లాడు కూడా కన్ఫ్యూజ్ అవుతాడు. కొన్నాళ్లు దూరం పెడితే వాడే మర్చిపోతాడంటోంది."

మమ్మల్ని పూర్తిగా చెరిపేయబోతున్నారైతే!

"మ... మరి మేము?"

"కొంచెం పెద్దయ్యాక మళ్లీ పరిచయం చెయ్యచ్చులే అంది."

నా మనవడిని నాకే పరిచయం చెయ్యడం!

"అప్పటికీ చెప్తూనే ఉన్నా మామయ్యా, మీరు నన్ను సొంత కూతుర్లా చూస్కున్నారూ... ఎప్పుడూ ఒక్క మాట అన్లేదూ అని. అంత ప్రేముంటే, నీకేం కావాలో వాళ్లే అర్థం చేస్కుంటార్లే అంది అమ్మ."

ఇదంతా స్పీకర్‌లో వింటున్న శ్రీవిద్య నా చేతి లోంచి మొబైల్ లాక్కుని "మీ అమ్మ ఈ లేనిపోనివన్నీ చెప్తుంటే, నీ తెలివితేటలేమయ్యాయ్? నువ్వు గట్టిగా చెప్పద్దూ అవన్నీ కుదరవని," అంది.

కొన్ని క్షణాల నిశ్శబ్దం.

"ఎవరో ఒకళ్లు చెప్పింది వినడం అలవాటైపోయింది అత్తయ్యా నాకు!"

మొబైల్ కట్ చేసి నన్ను క్వశ్చన్ మార్కు మొహంతో చూస్తూ మౌనంగా లోపలికెళ్లి పోయింది శ్రీవిద్య. వంద మార్కుల ప్రశ్న. ఎన్ని స్టెప్పులు రాసి సాల్వ్ చేయగలవో చూస్తా అన్నట్టు.

నా స్టూడెంట్, లాయర్ ప్రసాద్‌కి కాల్ చేశాను ఓసారి కలవమని. నాకు క్లోజ్‌గా ఉండే కొద్దిమంది స్టూడెంట్లలో ప్రసాదొకడు.

"జగదాంబ మేడమ్ మంచి మనిషే సార్, కాకపోతే మాట కొంచెం కరుకు, అంతే!" అన్నాడు అన్నీ విన్నాక.

"మాకేం కనపడట్లేదు ప్రసాద్ ఆమెలో మంచి తనం..."

"మీ గురించి తెలుసు కాబట్టి చెప్తున్నా.. మీరు పడలేరు సార్ ఈ లీగల్ మ్యాటర్సు."

"నువ్వున్నావు కదా అని..."

"కరెక్టే, కానీ 'లా' ప్రకారం తండ్రి పోయాక తల్లికే పూర్తి అధికారం ఉంటుంది పిల్లాడి మీద."

"అయితే ఏం చెయ్యలేమంటావా?"

"బైటే సెటిల్ చేస్కోగలిగితే మంచిదంటున్నా. గొడవెందుకు? సెన్సిటివ్ మ్యాటరు."

"ఇక్కడ గొడవ మేం చెయ్యట్లేదు."




“కొంచెం ఓపికపట్టండి సార్. మీ కోడలు సెటిలయ్యాక మళ్లీ ట్రై చేద్దాం.”

కొంతమంది వాకింగ్ ఫ్రెండ్స్‌ని అడిగినా ఇలాంటి సమాధానాలే వచ్చాయి. ఇంట్లో శ్రీవిద్య పరిస్థితి బాలేదు. ఏదీ ఇష్టంగా తినదు, చూడదు, మాట్లాడదు.

నా ఆన్సర్ పేపర్ మీదింకా పెన్ను కూడా పెట్టలేదు నేను!

జగదాంబకే డైరెక్ట్‌గా కాల్ చేశాను ఓ వారం తర్వాత.

“నెలకోసారి కలిస్తే చాలమ్మా శ్రీకర్ వాళ్లు. వాళ్లకి రావడం కుదరకపోతే, మేమైనా వెళ్తాం,” అన్నా ఆశగా.

“ఇవేం బేరాలు కాదు అన్నయ్యగారూ! కుదరదు. అంతే. కొన్నాళ్లకి మీరూ మర్చిపోతారు.”

“అసలెవ్వరికీ ఇబ్బంది రానివ్వను. నా గురించి తెలుసు కదా. పాపం శ్రీవిద్య...”

“మీ సంతోషాలు తప్ప ఆ పిల్ల సంగతెవరికీ పట్టదే? ఇక్కడ నేను తప్ప ఎవ్వరూ ఆలోచించట్లేదు దాని గురించి!” నిట్టూర్చాను.

“నువ్వు నా పరిస్థితిలో ఉంటే ఏం చేసేదానివమ్మా?” అడిగా చివరిగా.

నేనేం చెయ్యద్దో చెబుతున్న వాళ్లని నేనేం చెయ్యాలో చెప్పమని అడగటం!

“నేనే కనక మీ ప్లేస్‌లో ఉంటే, ‘ఈ పెళ్లికి రాము, మమ్మల్ని చచ్చినా మీ ఇళ్లకి పిలవద్దు’ అని తెగేసేదాన్ని!” అని ఫోన్ పెట్టేసింది. ఇంత దూరం వచ్చి హఠాత్తుగా ఆమె ముందాగిపోయాయి మా జీవితాలు.

దిక్కులన్నింటినీ మూసేస్తున్న ఓ పెద్ద గోడలా కనిపిస్తోందామె.

పెళ్లిరోజు ఎప్పుడో, ఎక్కడో లలితే చెప్పింది. మమ్మల్ని తప్పకుండా రమ్మంది. మేము పక్కనే ఉంటే ధైర్యంగా ఉంటుందంది. మేమిద్దరం ముభావంగానే ఉన్నాం ఈ విషయంలో.

పెళ్లిరోజు మాత్రం నేను బెంగతో ఆ గుడి చుట్టుపక్కలే తిరిగాను.

రేపటి నుండి లలిత మా కోడలు కాదు.

వాడు మా మనవడూ కాదు.

ఇంటి పేరు మారిపోతుంది.

వాడి ఇంటి పేరు మార్చేస్తారు!

చిన్న బ్యానరొకటి కడుతున్నారు బయట. లలిత వెడ్స్ అనూప్! అనూప్, ఏ అనూప్...? దగ్గరగా వెళ్లాను ఫొటో కనపడక. వెళుతున్నకొద్దీ ఎందుకో హఠాత్తుగా గాల్లో తేలిపోతున్నట్టనిపిస్తోంది. పెదాలపై చిరునవ్వొకటి వచ్చి చేరింది. ఓ విండో, ఓ దారం!

మొదటి స్టెప్ రాయడం మొదలుపెట్టాను.

పెళ్లైన నెల తర్వాత గట్టిగా ఎవరో బైట నుండి పిలుస్తున్నట్టు వినపడింది. "ఎవరమ్మా?" అంటూ బైటికెళ్లా.

"నేను సార్, అనూప్‌ని."

"అనూప్ అంటే?"

"2008 టెన్త్ బ్యాచ్, నగరంపాలెం అనూప్!"

"ఆ.. ఆ.. అనూప్, ఏవే ఎవరొచ్చారో చూడు," అన్నా లోపలికి కేకేస్తూ.

శ్రీవిద్య అనూప్‌ని గుర్తుపట్టింది. "ఎప్పుడో టెన్త్ క్లాస్ ట్యూషన్ కొచ్చేటప్పుడు చూశా. బాగా పెద్దోడివై పోయావ్," అంది.

ఆ రోజులు గుర్తు చేసుకున్నారిద్దరూ కాసేపు. "ఈ మధ్య మీ పోస్టులు చూస్తున్నా సార్ ఫేసుబుక్కులో. బాగా ఇన్స్పిరేషనల్‌గా ఉంటున్నాయ్" అన్నాడు నావైపు తిరిగి.

"ఏదో అప్పట్లో క్లాసుల్లో మీకు చెప్పేవాడిని, ఇప్పుడు అందరికీ..."

"మన ఓల్డ్ స్టూడెంట్స్ గ్రూపుల్లో కూడా బాగా యాక్టివైనట్టున్నారు?"

"ఈమధ్య ఆ ఫోన్లోనే ఉంటున్నారీయన. ఇంట్లో పనుల్లో కొంచెం సాయం చెయ్యమని చెప్పయ్యా!" లోపల్నుండి.

నవ్వాం ఇద్దరం.

"హ్యాపీ టీచర్స్ డే సర్. ప్లీజ్," స్వీట్ ప్యాకెట్ తీసి ఇచ్చాడు.

"అయ్యో, ఎందుకివన్నీ?"

"ఇప్పటికే చాలా లేటయ్యింది సర్. స్కూల్ తర్వాత మళ్లీ కలవలేదు నేను."

"ఇట్స్ ఓకే, రూలేం లేదుగా... వీలునిబట్టీ..."

"నేనే వీలు చేసుకోవాల్సార్..."

"సర్లే, ఇప్పుడెక్కడ చేస్తున్నావ్?"

"బెంగుళూరు. రీసెంట్‌గా మ్యారేజయ్యింది. ఇక్కడివాళ్లే. తనని కూడా తెచ్చుంటే బాగుండేది."

"తేవచ్చులే, ఈ ఊరే అన్నావ్. టీ ఇస్తా రా, లోపలి కొచ్చి కూర్చో," అని వంటింట్లోకెళ్లా. చివరి స్టెప్. నా పేపర్ రాయడం కంప్లీటయ్యింది.

నేను టీ వెచ్చబెట్టి తెచ్చేటప్పటికి అనూప్, హాల్లో గోడమీదున్న మా ఫ్యామిలీ ఫొటోవైపే తదేకంగా చూస్తున్నాడు.

"ఎవరు, ఎవరు సార్ ?!" తడబడుతూ అడిగాడు.

"మావాడు, కోడలు, మనవడు. ఆర్నెల్ల క్రితం మావాడు యాక్సిడెంట్లో..."

"ఓ, ఐ యామ్ వెరీ సారీ సర్."

"మన చేతిలో ఏం లేదు అనూప్. కొన్ని దేవుడు లాక్కుంటాడు, ఇంకొన్ని మనుషులే లాక్కుంటున్నారు."

"ఏమైంది సర్?"

"ఏం లేదులే, మేడమ్‌కి మనవడంటే పిచ్చి. కానీ ఆ అమ్మాయి... ఇట్స్ ఓకే. వాళ్లెక్కడున్నా హ్యాపీగా ఉంటే చాలు..."

"భలేవారు సర్. ప్రాబ్లెమ్స్ ఎలా సాల్వ్ చెయ్యాలో మాకు ఫస్ట్ నేర్పించిందే మీరు. అలాంటిది మీరే డల్లయితే ఎలా? ఉండండి, ఇప్పుడే వస్తా!" అని హడావిడిగా బైటికెళ్లిపోయాడు.

నేనూ, శ్రీవిద్య ఆశ్చర్యపోతూ చూస్తుండిపోయాం.

రెండుగంటల తర్వాత లలితనీ, పిల్లాడినీ తీసుకుని తిరిగొచ్చాడు అనూప్. లలిత వచ్చి శ్రీవిద్యని పట్టుకుని ఏడ్చింది. శ్రీకర్‌గాడు మమ్మల్నందర్నీ ఆశ్చర్యంగా చూశాడు.

నా రిజల్ట్ నిలువెత్తు మనుషుల రూపంలో! "లలిత నా ఇంజనీరింగ్ ఫ్రెండ్ సర్. నాతో మీ విషయాలు ఎక్కువ చెప్పలేదు తను. దానికి కారణాలు నేనూహించ గలను కానీ ఇవన్నీ తెలిశాక కూడా చూస్తూ ఊర్కోలేక పోయాను."

"థాంక్స్ అనూప్ అర్థం చేసుకున్నందుకు. మరి మీ పేరెంట్స్!"

"ఇవన్నీ తెలీవు వాళ్లకి. మెల్లగా చెప్తాను. కొన్ని కాంప్రమైజెస్ ఉండచ్చు రెండు సైడ్సు. కానీ మీ మనవడిని మాత్రం మీకు దూరం కానివ్వను," అన్నాడు దృఢంగా.

భూమ్మీదే ఉన్నానా?! శ్రీవిద్య వైపు చూశాను. పాస్ మార్కులు వేసినట్టే ఉన్నాయి తన కళ్లు. మెల్లగా బైటి కొచ్చాను. గులాబీలకి నీళ్లు పెడుతున్నాను. శ్రీకర్ పక్కనే ఆడుకుంటున్నాడు.

"టీచర్స్ డేకి మీ మిస్‌కి స్వీట్స్ ఇచ్చావా?' అడిగా వాడి మొహం చూస్తూ.

"ఇచ్చా, షి ఫెల్ట్ వెరీ హ్యాపీ!" నావైపే చూస్తున్నాడు.

ఏంటన్నట్టు తలూపా.

"కొత్త అంకుల్.. యూ నో హిమ్ ?"

"ఆ... నా స్టూడెంటేలే చిన్నప్పుడు."

"అంకుల్కి కూడా స్వీట్స్ ఇమ్మన్చెప్పా... నువ్ చెప్పినట్టే."

"ఇచ్చాడే. కావల్సిన స్వీట్లన్నీ..." నవ్వాను.

"ఐ లవ్యూ తాతా!" వచ్చి గట్టిగా హగ్ చేసు కున్నాడు వాడు ఏదో అర్థమైనట్టు. దేవుడు సెప్టెంబర్ ఐదు రూపంలోకి మారిపోయినట్టున్నాడు మా కోసం.

అంతలో నా చూపు హఠాత్తుగా ఓ మూల గుబురుగా పెరిగిన గులాబీ మొక్కమీద పడింది. ఓవైపుకి ఒరిగిపోతున్న దాన్ని చూసి కంగారుపుట్టింది. హఠాత్తుగా లేచి అటువైపెళ్తూ, "నాన్నా, ఆ మధ్యలో ఓ కర్ర నిలబె ట్టుంది చూడు. అది పట్రా త్వరగా, దీనికి కడదాం," అన్నా శ్రీకర్‌తో.

వాడు ఆ కర్రని పీకడానికి సందేహిస్తూ, "ఇది అల్రెడీ ఈ ప్లాంట్‌కి కట్టేసుంది తాతా?" అన్నాడు.

"పర్లేదు, అది ఎండిపోతున్న మొక్కేలే. కర్ర పీకి తీసుకురా. దీన్లో బలం లేదు, ఇక్కడ కట్టాలి అర్జంట్‌గా!"

నాకెందుకో జగదాంబ గుర్తొచ్చిందా క్షణంలో.



❖ ఎ. జగన్నాథశర్మ

# డు ది వర్క్




'డు ది వర్క్' పుస్తకాన్ని స్టీవెన్ ప్రెస్ఫీల్డ్ రచించారు. ఏ పనయినా చేసేముందు... రచన చేద్దామన్నా, వ్యాపారాన్ని ప్రారంభిద్దామన్నా మనలో చెలరేగే 'రెసిస్టెన్స్'ను జయించేందుకు ఈ పుస్తకం చాలా అవసరమని రచయిత అభిప్రాయపడ్డారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది కాపీలు అమ్ముడుపోయింది. దీనిని ఇటీవలే నేను చదివాను. చాలా విషయాలు తెలుసు కున్నాను. అందులో ఓ మూడు మీకోసం.

**ఒకటి:** ప్రపంచంలో అతికష్టమైన పని ఏమి టంటే... ప్రారంభించడం. దేన్నయినా ప్రారంభించా లంటే... దాని గురించి క్షణక్షణం ఆలోచిస్తాం. ఆలోచించడం మంచిదేగాని ఆలోచనే పనికాకూడదు. ఆలోచన ఆపి, పని ప్రారంభించినవారే విజయాన్ని సాధిస్తారు. అతి రంధ్రాన్వేషణ అనర్థదాయకం అని పించింది.

**రెండు:** భయపడుతున్నాం అంటే విజయానికి దగ్గరగా ఉన్నట్టే లెక్క. భయం తెగింపునిస్తుంది. ప్రతి ఘటించమంటుంది. ప్రతిఘటిస్తే విజయం సాధించి తీరుతాం.

**మూడు:** పరిపూర్ణత ముసుగులో బద్ధకాన్ని పెంచు కోకూడదు. ముందు పనిముగించి, తర్వాత పరిపూర్ణత కోసం పాకులాడాలి.

నేను తెలుసుకున్న ఈ విషయాలు చెప్పేందుకు బాబాయ్ దగ్గరకు పరుగుదీశాను. 'డు ది వర్క్' పుస్తకాన్ని ఆయనకు చూపించాను. పుస్తకం గురించి గొప్పగా చెప్పాను. చాలాసేపు మాట్లాడి ఊపిరి తీసుకున్నాను.

అప్పుడడిగాను.

"ఇలాంటి పుస్తకం తెలుగులో ఉందా?"

"ఇలాంటి పుస్తకం తెలుగులో ఉందా? లేదా? అన్నది తర్వాతి సంగతి. ముందు నీకు కొన్ని పద్యాలూ, శ్లోకాలూ చెప్పాలి, చెబుతాను, విను," అన్నాడు బాబాయ్.

ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస
సంత్రస్తులై;
ఆరంభించి పరిత్యజించుదురు విఘ్నాహతులై
మధ్యముల్;
ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతో
త్సాహులై,
ప్రా రబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్
గావునన్!

"ఇది ఏనుగు లక్ష్మణకవి రాసిన పద్యం. భర్తృహరి సంస్కృతంలో రాసిన సుభాషితాన్ని తెలుగులో అనువదించాడిలా లక్ష్మణకవి. దీని అర్థం ఏమిటో తెలుసా?" అడిగాడు బాబాయ్.

తెలియదన్నాను. అప్పుడిలా చెప్పాడాయన.

"థర్డ్ గ్రేడ్ మనుషులు... అంటే నీచులు... అడ్డంకులు వస్తాయని పనులసలు మొదలుపెట్టరు. అదే సెకెండ్ గ్రేడ్ మనుషులు, పనులు మొదలుపెట్టి, అడ్డంకులు రాగానే వదలివేస్తారు. ఫస్ట్ గ్రేడ్ మనుషులయితే... అడ్డంకులు ఏర్పడినా, వాటిని అధిగమించి, మొదలుపెట్టిన పనులను పూర్తిచేస్తారు. విజయాలు సాధిస్తారు. వారే గొప్పవారు."

"పద్యం బాగుంది," అన్నాను.

"సరదాగా ఒక శ్లోకం కూడా చెబుతాను, విను," అన్నాడు బాబాయ్. చెప్పాడిలా.

*శ్లో. దీర్ఘసూత్రీ వినశ్యేత్ తు ప్రాకృతః స్తబ్ద ఏవ చ!*
*శఠశ్చ నిష్కృతికశ్చైవ తథా చౌరః కుచేతనః!!*

"దీని అర్థం ఏమిటంటే... వివేకమూ, సంస్కారమూ లేనివాడు, వినయం కరువై అహంకారంతో విర్రవీగేవాడు, కపటి, ఇతరులను మోసగించేవాడు, దయ లేనివాడు,

"కృతఘ్నుడు, దొంగ, పదేపదే దుర్బుద్ధికి లోనయ్యేవాడు, సమయానికి ఏ పనినీ నిర్వర్తించక, నాన్చే స్వభావం కలవాడు... వీళ్లంతా చూస్తూండగానే నాశనం అవుతారు.

"సూపర్! బాగుంది, బాగుంది," అన్నాను.

"ఇలాంటిదే ఇంకో శ్లోకం చెబుతాను, విను.

*శ్లో. ఆయుక్తః ప్రాకృతః స్తబ్ధః శఠో నైష్కృతికోలసః!*
*విషాదీ దీర్ఘసూత్రీ చ కర్తా తామస ఉచ్యతే!!*

"దీని అర్థం ఏమిటంటే...ఏ పనిపట్లా శ్రద్ధా, వివేకమూ లేనివాడు, కుసంస్కారి, అహంకారి, కపటి, ఇతరులకు కీడు చేసేవాడు, బద్ధకస్తుడు, ఎప్పుడూ దిగులుతోనూ, నిరాశతోనూ జీవించేవాడు, ఏ పనినైనా సమయానికి చేయకుండా, దానిని వాయిదాలు వేసేవాడు... వీరందరినీ 'తామసకర్త'లంటాడు శ్రీకృష్ణుడు.

"ఋగ్వేదం 'చరైవేతి! చరైవేతి' అంది. అంటే... జీవితంలో ఎదురయ్యే ఆటంకాలకు భయపడి ఆగిపోకుండా, గమ్యం చేరేవరకూ నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతూ ఉండమంది.

"కూర్చుని ఉండేవాడి భాగ్యం (అదృష్టం) కూర్చునే ఉంటుంది. నిలబడి ఉండే వాడి భాగ్యం నిలబడే ఉంటుంది. నిద్రపోయేవాడి భాగ్యం నిద్రపోతూ ఉంటుంది. అదే... ఎవడైతే పట్టుదలతో ముందుకు సాగుతాడో...అతని భాగ్యం, అతనితోపాటు ముందుకు సాగుతూ ఉంటుంది.

" 'ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్ నిబోధత' అన్నది కఠోపనిషత్తు గొప్పవాక్యం. దీని అర్థం...అజ్ఞానం అనే నిద్రనుండి మేల్కొనండి! గురువులను ఆశ్రయించి, ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోండి. ఆత్మజ్ఞానమార్గం పదునైన కత్తిఅంచు మీద నడకలాంటిది. దానికి ఏకాగ్రత, క్రమశిక్షణ చాలా అవసరం అని బోధించింది.

"వేదాలూ, ఉపనిషత్తులన్నీ సోమరితనాన్ని వీడమని, పనిచేయమనే ఘోషించాయి. పని చెయ్యకపోతే సర్వనాశనం అయిపోతారని శపించాయికూడ" అన్నాడు బాబాయ్.

"బలే ఉన్నాయి," అన్నాను.

"చాణక్యుడు పేరు విన్నావా?" అడిగాడు.

"విన్నాను," అన్నాను.

"ఈరోజు పని రేపటికి వాయిదా వేయకూడదంటూ తను చెప్పే నీతిలో ఆయన ఏఁమంటాడంటే...

శ్లో. కస్యచిత్ కిమపి కార్యస్య కాలపాతోనాస్తి!
శ్వః కార్యమద్య కుర్వీత పూర్వాహ్ణే చాపరాహ్ణికమ్!

"అంటే... ఏ పని విషయంలోనూ, కాలయాపన చేయడం, రేపటికి వాయిదావేయడం తగని పని. రేపు చేయాల్సిన పనిని ఈరోజే చెయ్యాలి. అలాగే సాయంత్రం, లేదా మధ్యాహ్నం చేయాల్సిన పనిని ఉదయమే పూర్తిచెయ్యాలని అంటాడు.

"దీనికి కొనసాగింపూ ఉంది.

"న హి ప్రతీక్షతే మృత్యుః కృతమస్య న వా కృతమ్! అంటే... ఒక వ్యక్తి పని పూర్తిచేశాడా? లేదా? అన్నది మృత్యువుకు అనవసరం. అది వేచిచూడదంటాడు చాణక్యుడు.

"అలాగే ఇంకో మంచి మాటకూడా చెప్పాడు.

శ్లో. ఆదానస్య ప్రదానస్య కర్తవ్యస్య చ కర్మణః!
క్షిప్రమక్రియమాణస్య కాలః పిబతి తద్రసమ్!!

"ఎవరికి ఏదైనా ఇవ్వాలన్నా, ఎవరి నుంచి ఏదైనా తీసుకోవాలన్నా, లేదా, ఏదైనా ముఖ్యమైన పనిని చెయ్యాలన్నా, ఆ పనిని వెంటనే సరయిన సమయానికి చేసేయ్! ఒకవేళ చేయాల్సిన పనిని సమయానికి చేయకుండా కాలయాపన చేశావనుకో! ఆ పనివల్ల లభించే ఫలితాన్ని, రుచిని, లేదా ఆనందాన్ని కాలం జుర్రేస్తుంది అంటాడు. అంటే... ఏ పనిని ఏ సమయానికి చెయ్యాలో ఆ సమయానికే చెయ్యాలి. ఆలస్యం కూడదంటాడు."

"ఫెంటాస్టిక్," అన్నాను.

"ఇక రావణబ్రహ్మ పనిని గురించి ఏం చెప్పాడో విను," అన్నాడు బాబాయ్. చెప్పాడిలా.

"ఈ సన్నివేశం వాల్మీకి రామాయణంలో లేదు. జానపద రామాయణాల్లో ఉందేమో తెలీదు. ఈ సన్నివేశం అంటే నాకు మహా ఇష్టం. ఎవరు కల్పించారోగాని గొప్పగా కల్పించారు. ఈ సన్నివేశమూ, ఇక్కడ రావణబ్రహ్మ మాటలూ శిరోధార్యం అనిపిస్తాయి.

''యుద్ధభూమిలో ఆఖరిక్షణాల్లో ఉన్నాడు రావణబ్రహ్మ. ఎగూపిరి, దిగూపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆ సమయంలో అతని దగ్గరకు వెళ్లి, రాజనీతినీ, ధర్మాన్నీ, జీవితసారాన్నీ తెలుసుకోమన్నాడు రాముడు. రావణబ్రహ్మ దగ్గరకు లక్ష్మణున్ని పంపాడు. అప్పుడు లక్ష్మణుని చూసి, రావణబ్రహ్మ అన్నాడిలా.

"లక్ష్మణా! వేలాదిమాటలు అనవసరం. ఒకే ఒక్క మాట చెబుతాను, విను.

"శుభస్య శీఘ్రం! అశుభస్య కాలహరణం!

"మంచిపనిని వెంటనే ప్రారంభించు! అలాగే వెను వెంటనే దాన్ని పూర్తిచెయ్యి! చెడు పని చెయ్యాలనుకో! దానిని వీలయినంతవరకూ వాయిదా వెయ్యి!

"చిటికెలో చేసే పనులు వాయిదా వేసుకుంటూ వచ్చినందుకు నేనిప్పుడు ఎంతగా విలవిలలాడుతున్నానో తెలుసా? భోరున ఏడవాలనిపిస్తోంది.

"స్వర్గానికి నిచ్చెన వేద్దామనుకున్నాను. సముద్రపు నీటిని మంచినీటిగా మార్చేద్దామనుకున్నాను. నిప్పుకి పొగలేకుండా చెయ్యాలని ఆశపడ్డాను.

"అయితే ఈ మూడు పనులనూ ఎప్పటికప్పుడు వాయిదావేస్తూ వచ్చాను. చెయ్యలేకపోయాను. మంచి పనులు చేయడానికి కాలయాపనచేసి, చెడుపని... సీతాపహరణం వెంటనే చేసేశాను. ఫలితం... ఇదిగో... ఇలా నేలకొరిగే స్థితి తెచ్చుకున్నానని కన్నుమూశాడు.

"చెడు ఆలోచనరాగానే దానిని వెంటనే అమలు చేయకూడదు. వాయిదా వెయ్యాలి. సమయం గడిచిన కొద్దీ, మనకు కలిగిన కోపం లేదంటే వివేకహీనతా తగ్గుతాయి. తప్పుచేయకుండా మనల్ని కాపాడుతాయి. ఎంత గొప్పగా చెప్పాడు రావణబ్రహ్మ. హేట్సాఫ్," అన్నాడు బాబాయ్.

"గొప్పవాడు రావణబ్రహ్మ," అన్నాను.

"ఇంతవరకూ నీకు పని గురించిన పద్యాలూ, శ్లోకాలూ, సన్నివేశాలే వివరించాను. ఇప్పుడు వాయిదా వేయకుండా పని ప్రారంభిస్తే శారీరక, మానసిక ఆరోగ్యాలు ఎలా ఉంటాయి? పనిని వాయిదా వేస్తూపోతే ఆరోగ్యాలెలా దెబ్బతింటాయో చెబుతాను, విను." అన్నాడు బాబాయ్. చెప్పసాగాడిలా.

“సైకాలజీ, న్యూరోసైన్స్ ప్రకారం పనిని వాయిదా వేయడం అనేది సోమరితనమేకాదు, అది ‘ఎమోషనల్ డిస్రెగ్యులేషన్’. అంటే...భావోద్వేగాలను అదుపులో ఉంచుకోలేకపోవడంగా పేర్కొంటారు. దీనివల్ల ఫిజికల్‌గా, మెంటల్‌గా మనిషి చాలా అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుంది.

పనిని వాయిదా వేస్తున్నకొద్దీ మన మెదడులో ‘పనిపూర్తికాలేదు’ అనే భయమూ, ఒకరకమైన ‘గిల్ట్’ పెరుగుతాయి. ఫలితంగా శరీరంలో కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ నిరంతరమూ విడుదల అవుతూ ఉంటుంది. ఫలితంగా బిపి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ దెబ్బ తింటుంది. రోగనిరోధకశక్తి తగ్గుతుంది. దాంతో మానసిక అలసటకు గురవుతాం. పూర్తికానిపనులను మెదడు మరచిపోదు. దీనినే ‘జైగార్నిక్ ఎఫెక్ట్’ అంటారు. పడుకున్నా బ్యాక్ గ్రౌండ్‌లో మెదడు పని గురించే ఆలోచిస్తూ శక్తిని వృధా చేస్తుంది. తలనొప్పిని కొని తెస్తుంది. నిద్రలేమి సమస్యను నిద్రలేపుతుంది. దాంతో శరీర జీవక్రియలు మటాషవుతాయి.

“అదే వాయిదా వేయకుండా పనిని ప్రారంభించి, దానిని విజయవంతంగా ముగించామనుకో, అప్పుడు ఏమవుతుందో తెలుసా? మెదడులో ‘డోపమైన్’ అనే హ్యాపీ హార్మోన్ విడుదలవుతుంది. ఆత్మవిశ్వాసం, సంతృప్తిస్థాయిలు పెరుగుతాయి.

“ఒక విషయం గుర్తుపెట్టుకో! Action is the antidote to Anxiety. అంటే ఆందోళనకు సరయైన మందు చర్యే! అంటే పనే! పనిని ప్రారంభించడం అన్నది విజయానికి సంకేతమేకాదు, అది శారీరక, మానసిక ఆరోగ్యానికికూడా శ్రీరామరక్ష!!” అని ముగించాడు బాబాయ్.

“ఏదైనా పనిమీద ఉన్నావేమో! శుభస్య శీఘ్రం! వెళ్లిరా” అన్నాడు.

నేను వెనుతిరిగాను. తిరిగివస్తూ అనుకున్నానిలా.

ఇంతకీ బాబాయ్‌కి ‘దు ది వర్క్’ పుస్తకం నచ్చినట్టా? నచ్చనట్టా? లేదంటే...‘అన్నీ వేదాల్లో ఉన్నాయష’ అని మాట్లాడాడా? ఒక్కోసారి బాబాయ్ అంతుచిక్కడు. అదలా ఉంచితే ఒకటి మాత్రం నిజం! కన్నకలలు నిజం కావాలంటే... కష్టపడాలి. కన్నీరు పెట్టుకోవాలి. చెమటోడ్చాలి.





శ్రీ అట్లూరి & జలపతి

# కలయిక మరోసారి... వ్యాపారం అదుర్స్ ఈసారి!

***ఒక దర్శకుడు, ఒక కథానాయకుడు కలిసి చేసిన తొలి సినిమా ఘనవిజయం సాధిస్తే, ఆ జోడీపై సహజంగానే ప్రత్యేకమైన అంచనాలు ఏర్పడతాయి. ఆ ఇద్దరూ మళ్లీ కలుస్తారనే వార్త బయటకు వచ్చిన క్షణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి మొదలవుతుంది. గత విజయాన్ని మించి కొత్త కథ, కొత్త భావోద్వేగాలు, కొత్త స్థాయిలో వినోదాన్ని అందిస్తారనే అంచనాలు అభిమానుల్లో కనిపిస్తాయి. దానికి తోడు, వ్యాపార వర్గాల్లో క్రేజ్ వస్తుంది. ఆ సినిమాకి ఓటీటీ హక్కులు మొదలుకొని థియేటర్ వ్యాపారం వరకు నిర్మాతకు పంట పండుతుంది. అందుకే ఇప్పుడు అలాంటి బ్లాక్ బస్టర్ జోడీలు కొన్ని మళ్లీ కలిశాయి.***

కొన్ని చిత్రాలు ఇప్పటికే పట్టాలపైకి రాగా, మరికొన్ని విజయవంతమైన జోడీలు త్వరలోనే సెట్స్ పైకి వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారిన ఆ విజయవంతమైన కాంబినేషన్లపై విశ్లేషణాత్మక కథనం.

ఎన్టీఆర్, త్రివిక్రమ్ కలయికలో వచ్చిన అరవింద సమేత వీరరాఘవ యంగ్ టైగర్ కెరీర్‌లో ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది. యాక్షన్‌తోపాటు బలమైన భావోద్వేగాలను జోడించి, హింసకు ప్రత్యామ్నాయంగా శాంతి అనే అంశాన్ని త్రివిక్రమ్ తనదైన శైలిలో చూపించాడు. ఎన్టీఆర్ నటనలో కనబరిచిన పరిపక్వత, కుటుంబ బంధాల చుట్టూ నడిచిన కథ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. వాణిజ్య విజయంతోపాటు విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్న ఈ చిత్రం ఇద్దరికీ గుర్తుండిపోయే విజయాన్నిచ్చింది.

ఇప్పుడు అదే కాంబినేషన్ గాడ్ ఆఫ్ వార్ సిద్ధమవుతోంది. గత చిత్రంలో భావోద్వేగాలకు పెద్దపీట వేసిన త్రివిక్రమ్, ఈసారి మరింత విభిన్నమైన నేపథ్యాన్ని ఎంచుకున్నాడు. అప్పుడెప్పుడో చేతిలో 'మురుగ: ద లార్డ్ ఆఫ్ వార్, ద గార్డ్ ఆఫ్ విస్డమ్' పుస్తకంతో కనిపించాడు

ఎన్టీఆర్. ఇన్నాళ్లకు ఆ పుస్తకంలో కథ తెరపైకి రాబోతోంది. ప్రకటనలో భాగంగా విడుదల చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. ఎవరికి ఎంత కావాలో అంత ఊహించుకోవచ్చన్నట్టుగా ఉంది పోస్టర్. త్రిశూలం, నంది కొమ్ములు, కార్తికేయుడి శూలం, మధ్యలో ఓ డీఎన్ఏ లాంటి ఆకారం... ఇంకాస్త లోతుగా చూస్తే, యుద్ధం, ఆలయాలు, రాజ ప్రాసాదాలు కనిపిస్తున్నాయి. ఇలా భారీగా రాబోతోంది ఎన్టీఆర్–త్రివిక్రమ్ సినిమా.

రామ్‌చరణ్, సుకుమార్ కలయికలో వచ్చిన రంగస్థలం తెలుగు సినీచరిత్రలో నిలిచిపోయే చిత్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. గ్రామీణ నేపథ్యంలో సాగే కథను అత్యంత సహజంగా తెరకెక్కించిన సుకుమార్, చిట్టిబాబు పాత్రలో చరణ్‌ను పూర్తిగా కొత్త కోణంలో ఆవిష్కరించాడు. వినికిడి సమస్యతో బాధపడే యువకుడి పాత్రలో చరణ్ చూపించిన నటన ఆయన కెరీర్‌లోనే అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. ఈ చిత్రం భారీ వసూళ్లతోపాటు ఎన్నో పురస్కారాలు కూడా అందుకుంది.

ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి పని చేయబోతుండటం సహజంగానే భారీ చర్చకు దారితీస్తోంది. రంగస్థలం తర్వాత సుకుమార్ కథల ఎంపికలో







చూపించే వైవిధ్యం, పెద్దితో చరణ్ నటనలో వచ్చిన పరిపక్వత కలిసి మరోసారి బలమైన చిత్రాన్ని అందిస్తాయనే నమ్మకం ఉంది. ఈ కాంబినేషన్ నుంచి మరోసారి ప్రేక్షకులు కొత్త అనుభూతిని ఆశిస్తున్నారు. ప్రస్తుతం సినిమా పూర్వ–నిర్మాణ దశలో ఉంది. అక్టోబర్ లేదా నవంబర్ నుంచి చిత్రీకరణ మొదలయ్యే అవకాశం ఉంది.

చిరంజీవి, బాబీ కలయికలో వచ్చిన వాల్తేరు వీరయ్య పండుగ వాతావరణాన్ని గుర్తు చేసిన చిత్రంగా నిలిచింది. చిరంజీవిలోని వినోదాత్మక కోణాన్ని, మాస్ శైలిని బాబీ సమర్థంగా ఉపయోగించుకున్నారు. రవితేజ కీలక పాత్ర, బలమైన భావోద్వేగాలు, పాటలు, యాక్షన్ అన్నీ కలిసి ఈ చిత్రాన్ని భారీ విజయంగా మార్చాయి. చాలాకాలం తర్వాత చిరంజీవి అభిమానులు కోరుకున్న పూర్తిస్థాయి మాస్ వినోదాన్ని ఈ చిత్రం అందించింది.

అదే కాంబినేషన్ ఇప్పుడు మరోసారి కలిసి సినిమా చేస్తోంది. తొలి చిత్రంలో వచ్చిన విజయాన్ని కొనసాగించాలంటే కొత్త కథతో రావాల్సిన అవసరం ఉంది. చిరంజీవి వయసుకు తగ్గ పాత్ర, అభిమానులు కోరుకునే మాస్ అంశాలు రెండింటి మధ్య సమతూకం ఎలా సాధిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. బాబీ




కూడా తనపై ఏర్పడిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యతను మోస్తున్నాడు. కచ్చితంగా చిరంజీవి ఇమేజ్, వయసుకు సూటయ్యే కథ ఇది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జోరుగా సాగుతోంది. సంక్రాంతి 2027కి విడుదల చేసే లక్ష్యంగా పనిచేస్తోంది టీం.

బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కలయికలో వచ్చిన వీరసింహారెడ్డి పూర్తిస్థాయి వాణిజ్య విజయాన్ని అందుకుంది. బాలకృష్ణ అభిమానులు కోరుకునే శక్తివంతమైన సంభాషణలు, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ సన్నివేశాలు ఈ చిత్రానికి ప్రధాన బలం అయ్యాయి. గోపీచంద్ మలినేని బాలకృష్ణను అత్యంత ప్రభావవంతంగా చూపించడంలో విజయం సాధించాడు.

ఇప్పుడు ఈ ఇద్దరూ మరోసారి కలిశారు. చారిత్రక నేపథ్యంతో సినిమా చేయాలనుకున్నారు. కానీ భారీ బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొని ఆ కథను పక్కన పెట్టారు. ఎప్పట్లానే మాస్ కథను ఎంపిక చేసుకున్నారు. అయితే గత చిత్రంలో కనిపించిన విజయసూత్రాన్ని కొనసాగిస్తూనే కొత్తదనం చూపించాల్సిన అవసరం ఉంది. బాలకృష్ణ వరుస విజయాలతో మంచి ఉత్సాహంలో ఉన్నారు. గోపీచంద్ మలినేని కూడా భారీ వాణిజ్య చిత్రాలను తెరకెక్కించగల దర్శకుడిగా పేరు సంపాదించారు. అందుకే ఈ కలయికపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల బాలయ్య ఈ సినిమా షూటింగ్‌లో గాయపడ్డారు. మోకాలికి సర్జరీ జరిగింది. అయినా త్వరలోనే సెట్ పైకి వచ్చి షూటింగ్‌ని పూర్తి చెయ్యనున్నారు బాలయ్య.

నాని, శ్రీకాంత్ ఓదెల కలయికలో వచ్చిన దసరా నాని నటజీవితంలో మలుపు తిప్పిన చిత్రంగా చెప్పవచ్చు. అప్పటివరకు కనిపించని మాస్ పాత్రలో నాని మెప్పించాడు. తెలంగాణ గ్రామీణ వాతావరణం, సహజమైన పాత్రలు, బలమైన భావోద్వేగాలు ఈ చిత్రానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. శ్రీకాంత్ ఓదెల తొలి ప్రయత్నంలోనే తన ప్రతిభను నిరూపించుకున్నారు.

ఇప్పుడు ది ప్యారడైజ్ రూపంలో మరోసారి ఈ కాంబినేషన్ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సెప్టెంబర్ 24న ఈ సినిమా సినిమాహాళ్లలోకి రాబోతోంది. దసరాతో ఏర్పడిన అంచనాలను మించి కొత్త ప్రపంచాన్ని చూపించాలనే ప్రయత్నం ఇందులో కనిపిస్తోంది. నాని వరుసగా విభిన్న కథలను ఎంచుకుంటుండటం, శ్రీకాంత్ ఓదెల కథ చెప్పే తీరు కలిసి

మరోసారి బలమైన చిత్రాన్ని అందిస్తాయనే నమ్మకం ఉంది. తాజాగా విడుదలైన టీజర్‌తో ఈ అంచనాలు మరింత నమ్మకం పెరిగాయి.

విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యాన్ కలయికలో వచ్చిన టాక్సీవాలా వినోదం, సస్పెన్స్, సూపర్ నేచురల్ అంశాల మేళవింపుతో మంచి విజయాన్ని అందుకుంది. పెద్దగా అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం నోటి మాటతో ప్రేక్షకుల్లో ఆదరణ సంపాదించింది. అంతేకాదు, విడుదలైన మొదటిరోజే బ్రేక్-ఈవెన్ సాధించిన చిత్రంగా నిలిచింది. విజయ్‌కు భిన్నమైన కథను అందించిన దర్శకుడిగా రాహుల్ సంకృత్యాన్ గుర్తింపు పొందాడు.

ఇప్పుడు రణబాలి కోసం ఈ ఇద్దరూ మళ్లీ కలిశారు. మధ్యలో ఇద్దరి ప్రయాణాల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. విజయ్ తన స్థానాన్ని మరింత బల పరుచుకునే ప్రయత్నంలో ఉండగా, రాహుల్ కూడా కథల ఎంపికలో ప్రత్యేకత చూపిస్తున్నాడు. తొలి విజయాన్ని మించి మరింత బలమైన కథతో రావాలని ఇద్దరూ నిర్ణయించుకున్నారు. ఆ నిర్ణయానికి తగ్గట్టే విలక్షణమైన, బలమైన, అత్యంత ప్రత్యేకమైన కథను వీళ్లు ఎంపిక చేసుకున్నారనే విషయం ప్రచార దృశ్యా లతో స్పష్టమైంది.

శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు కలయికలో వచ్చిన సామజవరగమన కుటుంబ ప్రేక్షకులను విపరీతంగా అలరించింది. సరదా హాస్యం, కుటుంబ బంధాలు, సహజమైన సంభాషణలు ఈ చిత్రాన్ని విజయవంతం చేశాయి. శ్రీవిష్ణు తన సహజ నటనతో మరోసారి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగా, రామ్ అబ్బరాజు చక్కటి వినోదాన్ని అందించడంలో తన ప్రత్యేకత చాటుకున్నాడు.

ఇప్పుడు ఫ్యామిలీ ప్యాక్ పేరుతో ఈ ఇద్దరూ మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తొలి చిత్రంలో కనిపించిన వినోదాన్ని కొనసాగిస్తూనే, ఓ కొత్త కథను ప్రేక్షకులకు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కుటుంబ ప్రేక్షకుల్లో ఏర్పడిన నమ్మకాన్ని నిలబెట్టు కోవడం ఈ కాంబినేషన్‌కు ఇప్పుడు పెద్ద సవాలుగా మారింది. అదే సమయంలో మరోసారి నవ్వులు పంచే చిత్రాన్ని అందిస్తారనే అంచనాలూ ఉన్నాయి.

నాగచైతన్య, శివ నిర్వాణ కలయికలో వచ్చిన మజిలీ భావోద్వేగాలకు పెద్దపీట వేసిన చిత్రంగా నిలిచింది. భగ్నప్రేమ, దాంపత్యబంధం, జీవితంలో రెండో అవకాశాన్ని అందిపుచ్చుకోవడం లాంటి విషయాల్ని హృదయానికి హత్తుకునేలా చూపించారు. నాగచైతన్య నటనలో కొత్త కోణాన్ని బయటకు తీసుకు రావడంలో శివ నిర్వాణ పూర్తిస్థాయిలో విజయవంత మయ్యాడు. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతోపాటు మంచి వసూళ్లను కూడా సాధించింది.






ఇప్పుడు ఈ ఇద్దరూ మరోసారి కలిసి పని చేయనున్నారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా అభిమానులు ఇప్పటికే ఈ కాంబినేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. భావోద్వేగ కథలను హృదయానికి దగ్గరగా చెప్పడంలో శివ నిర్వాణకు ఉన్న ప్రత్యేకత, నాగచైతన్య నటనలో కనిపిస్తున్న మార్పు కలిసి మరో మంచి చిత్రాన్ని అందించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఇరుముడి చిత్రంతో విజయాన్ని అందుకున్నాడు శివ నిర్వాణ. అటు నాగచైతన్య చేస్తున్న విరూపాక్షి సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. కాబట్టి త్వరలోనే వీళ్లిద్దరి కాంబినేషన్ పై ప్రకటన వచ్చేలా ఉంది.

సూర్య, దర్శకుడు టి.జే. జ్ఞానవేల్ కలయికలో వచ్చిన జై భీమ్ భారతీయ సినీచరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. నిజజీవిత ఘటన ఆధారంగా రూపొందిన ఈ చిత్రం సామాజిక న్యాయం, చట్టం, అణగారిన వర్గాల సమస్యలను అత్యంత ప్రభావవంతంగా చూపించింది. న్యాయవాది పాత్రలో సూర్య చూపించిన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. విమర్శకుల ప్రశంసలతోపాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ఈ చిత్రం గుర్తింపు పొందింది.

ఇప్పుడు ఈ కాంబినేషన్ మరోసారి కలుస్తుండటం విశేషంగా మారింది. ఈసారి హోంబలే ఫిలిమ్స్ నిర్మాణంలో సినిమా తెరకెక్కనుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. సామాజిక అంశాలను వినోదాత్మకంగా చెప్పగల జ్ఞానవేల్ ప్రతిభ, సూర్య కథల ఎంపికలో చూపించే నిబద్ధత కలిసి మరో ప్రభావవంతమైన చిత్రాన్ని అందిస్తాయనే విశ్వాసం కనిపిస్తోంది.

ధనుష్, మారి సెల్వరాజ్ కలయికలో వచ్చిన కర్ణన్ తమిళ చిత్రసీమలో అత్యంత ప్రభావవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. గ్రామీణ సమాజంలో వివక్ష, అణచివేత, స్వాభిమాన పోరాటాన్ని మారి సెల్వరాజ్ అత్యంత హృద్యంగా తెరకెక్కించారు. ధనుష్ నటన ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచింది. భావోద్వేగం, ఆవేదన, తిరుగుబాటు అన్నీ సమతూకంగా మిళితమైన చిత్రంగా కర్ణన్ గుర్తింపు పొందింది.

ఇప్పుడు ఈ ఇద్దరూ మరోసారి కలిసి సినిమా చేయబోతున్నారు. కర్ణన్ తర్వాత ఈ కాంబినేషన్‌పై ఏర్పడిన అంచనాలు చాలా పెద్దవి. సమాజానికి సంబంధించిన అంశాలను ఆలోచింపజేసేలా చెప్పడంలో మారి సెల్వరాజ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. పాత్రలో పూర్తిగా లీనమయ్యే ధనుష్ నటనతో ఆ ఆలోచనలు మరింత బలంగా ప్రేక్షకులకు చేరే అవకాశం ఉంది. అందుకే ఈ కలయిక మరోసారి భారతీయ సినీ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.

ఇలా ఈ సీజన్‌లో చాలానే హిట్ కాంబినేషన్లు పునరావృతం అవుతున్నాయి. రెండోసారి కలుస్తున్న ఈ జంటల్లో ఎంతమంది మరోసారి విజయాన్నందుకుంటారో కాలమే నిర్ణయిస్తుంది.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# TANA

# WOMEN'S CRICKET TOURNAMENT 2026

## September 19, 2026



**GRAND SPONSOR**

IRENTURENT
RENTING MADE SIMPLE
LIVING MADE BEAUTIFUL

ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America
పాఠశాల
మన తెలుగు మన పిల్లల కోసం

**REGISTRATION FEE $149**

## Location:
## Albert C. Miller Park
## 220 Miller Way, Exton, PA 19341

https://tinyurl.com/55sxcpd

Scan for Registration


**PHANI KANTHETI**
(Mid Atlantic Regional Representative)
(610) 620 - 4135

**DEEPTHI KOKA**
(Mid-Atlantic Women's Coordinator)
(484) 432-6464

**VENKAT SINGU**
(Benefit coordinator)
(314) 680 - 8649

**KHRISHITHA NANDAMURI**
(267) 317 - 6690

**Dr. NAREN KODALI**
(TANA President)

**SRINIVAS LAVU**
(TANA EVP)

**RAVI POTLURI**
(TANA Board of Director)

**SIVA CHAVA**
(TANA Sports coordinator)



Prasad Kunarapu
Licensed PA Realtor
941 N Providence Rd
Media, PA 19063 (HQ)
TESLA REALTY GROUP

CHUGH FINANCIAL SERVICES
ENSURING HAPPIEST RETIREMENT LIFE
WWW.CHUGH-FIN.COM

ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA 203 297 3077

OAKSTON

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates- Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt